విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
గురువారం 12, మార్చి 2026




# నర్సీపట్నంలో ఉచిత హెచ్‌పీవీ టీకా కార్యక్రమం

## ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

విశాఖపట్నం-ప్రభాతవార్త

గర్భాశయ ముఖ క్యాన్సర్ నుంచి ఆడపిల్లలను రక్షించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు లాంఛనంగా ప్రారంభించారు. 14 ఏళ్లు పూర్తి చేసుకుని 15 ఏళ్ల లోపు ఉన్న బాలికలకు ఆయన స్వయంగా దగ్గరుండి, ధైర్యం చెబుతూ 8వ పేజీలో

# 14న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాడేరులో పర్యటన

## నందిగరువు గ్రామంలో గిరిజనులతో ముఖా ముఖి -కాఫీ తోటలు.. రోడ్డు పరిశీలన



పాడేరు,మార్చి10, ప్రభాతవార్త

అల్లూరి జిల్లాలో 14న శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారని పాడేరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర జానపద కళలు సృజనాత్మక అకాడమీ చైర్మన్ డా. వంపూరు గంగులయ్య పేర్కొన్నారు. డిప్యూటీ సి ఎం పవన్ కళ్యాణ్ 14న ఉదయం విశాఖ నుంచి ప్రత్యేక హెలి కాప్టర్‌లో పాడేరు మండలం లగిశపల్లి గ్రామ సమీపంలో ఉన్న హెలిప్యాడ్ ప్రదేశంలో హెలికాప్టర్‌లో దిగి అక్కడ నుంచి రోడ్డు మార్గంలో పాడేరు మండలం వంట్లమామిడి పంచాయితీ నందిగరువు గ్రామానికి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చేరుకుంటారని చైర్మన్ అడవితల్లి బాట కార్యక్రమంలో 8వ పేజీలో



# పౌర సేవల మెరుగుదలకు.. ఫిర్యాదుల పరిష్కారానికి పటిష్ట చర్యలు

## కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో వివరించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, మార్చి 11 ప్రభాతవార్త

పౌర సేవల మెరుగుదలకు, ఫిర్యాదుల పరిష్కారానికి విశాఖ పట్టణం జిల్లాలో ప్రత్యేక వ్యవస్థను రూపొందించి పారదర్శక రీతిలో అవలంబిస్తున్నామని, పటిష్ట చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన నిర్వహించిన 6వ కలెక్టర్ల కాన్ఫరెన్స్లో విశాఖపట్నం జిల్లా పరిధిలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సేవల నిర్వహణ విధానం గురించి ఆయన వివరించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న డేటాను ప్రతి వార్డు, ప్రతి సచివాలయం స్థాయిలో సమగ్రంగా విశ్లేషిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఎక్కడ ఎక్కువగా ఫిర్యాదులు నమోదవుతున్నాయో గుర్తించి, ఒకే ప్రాంతం నుంచి పదేపదే వచ్చే సమస్యలను ప్రత్యేకంగా నమోదు చేస్తున్నట్లు చెప్పారు. ఉదాహరణకు ఒక ప్రాంతంలో నీటి లీకేజీ లేదా పైప్‌లైన్ దెబ్బతినడం వంటి సమస్యలపై పదేపదే ఫిర్యాదులు వస్తే, ఆ ప్రాంతానికి సంబంధించిన మొత్తం డేటాను విశ్లేషించి ప్రత్యేకంగా ఒక ఇన్సిడెంట్ లేదా టికెట్ సృష్టించి ఆ దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అన్ని ఫిర్యాదులు, సేవలపై సిటీ ఆపరేషన్స్ సెంటర్ ద్వారా రియల్ టైమ్ పర్యవేక్షణ జరుగుతోంద న్నారు. మున్సిపల్ పరిపాలన శాఖ 8వ పేజీలో

# కన్నుల పండువగా శ్రీ నూకాలమ్మ అమ్మవారి రెండవ రోజు పునఃప్రతిష్టా మహోత్సవాలు







విశాఖపట్నం-ప్రభాతవార్త

నర్సీపట్నంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా జరుగుతున్న శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవాలయ పునఃప్రతిష్ట మరియు కలశ స్థాపన మహోత్సవాలలో రెండవ రోజు కార్య క్రమాలు బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ రెండవ రోజు విశేష పూజా కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, వారి సతీమణి 8వ పేజీలో

# పసుపు నీళ్ల బిందెలతో గంగాభిషేకానికి తరలివచ్చిన వేల మంది మహిళలు



8లో

# ముడుపుల మత్తులో అక్రమ ప్లానింగ్..!

## కొనసాగుతున్న ఏసీబీ దాడులు -క్షుణ్ణంగా రికార్డుల పరిశీలన -బీపీఎస్, ఎల్ఆర్ఎస్ పెండింగ్ దరఖాస్తులపై ఆరా! -అక్రమ అంతస్తుల వాటాలపై కీలక సమాచారం



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

'గ్రేటర్' టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏసీబీ దాడులు బుధవారం కొనసాగాయి. అవినీతి అధికారులు, సిబ్బంది తాటి తీసేందుకు ఏసీబీ ప్రధానంగా దృష్టిసారించినట్టు తెలుస్తోంది. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు సందేహం వచ్చిన అంశాలపై ఆరా తీస్తున్నారు. ప్రధానంగా అవినీతి సొమ్ములు వాటాలపై కూడా ప్రశ్నల వర్షం కురిపిస్తూ.. టౌన్ ప్లానింగ్ అధికారులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇటీవల కాలంలో అవినీతి ఆరోపణలు అధికంగా వినిపిస్తున్న మధురవాడ, గాజువాక, పెందుర్తి జోన్ల కార్యాలయాలపై ముందుగా ఏసీబీ అధికారులు దృష్టిసారించినట్టు తెలుస్తోంది. ఏడాది కాలంగా భవన నిర్మాణ అనుమతులకు చేసుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు కింద స్థాయి సిబ్బంది నుంచి ఉన్నత స్థాయి అధికారుల వరకూ.. వారి యొక్క లాగిన్‌లో దరఖాస్తులను ఎన్నెన్ని రోజులు పెండింగ్‌లో పెట్టారు? దాన్ని ఎన్నెన్ని సార్లు రిజక్ట్ చేశారు? ఏ క్వొరీ వేసి ముందు రిజక్ట్ చేశారు? అదే ఫైల్ తరువాత క్రమంలో ఎందుకు ఆమోదించారు? అనే అంశాలపై క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. వీటితో పాటు అనుమతులు లేకుండా ఇటీవల కాలంలో ఎన్ని భవనాలకు అదనపు అంతస్తులు నిర్మించారు? చర్యల్లో భాగంగా ఎన్ని భవన శ్లాబ్‌లను కూల్చారు? ఆ భవనాల ప్రస్తుత పరిస్థితి ఏలా వుంది? కూల్చిన శ్లాబ్‌లను తిరిగి నిర్మించారా? లేదా? అనేది కూడా పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది.

### బీపీఎస్, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ఆరా..!

బీపీఎస్, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నారు. బీపీఎస్ ప్రాసెస్ నిలిపేసినప్పటికీ.. ఆ దరఖాస్తులు ఎన్ని వచ్చాయి? ఆ దరఖాస్తులు ఏ పరిస్థితిలో వున్నాయనే అంశాలపై ఆయా జోన్లలో వున్న అధికారులను ప్రశ్నించినట్టు తెలుస్తోంది. మరోపక్క ఎల్ఆర్ఎస్ కింద దరఖాస్తు చేసుకున్న వాటిలో పురోగతి 8వ పేజీలో

# మే నెలాఖరుకు బృహత్ ప్రణాళిక ప్రాధాన్యత రహదారులను పూర్తి చేయాలి



విశాఖపట్నం-ప్రభాతవార్త

వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్, సంయుక్తంగా బుధవారం నిర్వహించిన సాంకేతిక విభాగపు సమీక్ష సమావేశంలో జోన్ల వారీగా పనుల ప్రగతిని సమీక్షించిన తదుపరి చైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం కార్యకలాపాలను ప్రారంభించేనాటికి, 8వ పేజీలో

# ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే ..

## బస్టాండ్‌ను త్వరలోనే ఆధునికరిస్తాం : ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



8లో

# విశాఖలో నకిలీ నోట్ల అంతర్రాష్ట్ర ముఠా బట్టబయలు

## 10 మంది నిందితులు అరెస్ట్ -రూ.37.70 లక్షల ఫేక్ కరెన్సీ స్వాధీనం -ఎమ్మార్వేట సీఐ దివాకర్ యాదవ్ బృందం చాకచక్యం -మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన ఈస్ట్ ఏసిపి లక్ష్మణమూర్తి




8లో

# కీలక బాధ్యతలు అప్పగించినందుకు రుణపడి ఉంటా..

## మాజీ సీఎం జగన్‌కు వైసీపీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ కృతజ్ఞతలు



అనకాపల్లి, మార్చి 11, ప్రభాతవార్త

వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన బొడ్డేడ ప్రసాద్ జిల్లాలోని పార్టీ ముఖ్య నాయకులు కలిసి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా 8వ పేజీలో

# అనకాపల్లిలో జీరో వేస్ట్ రెసిడెన్షియల్ స్కూళ్లు

## చెత్త ద్వారా సర్క్యులర్ ఎకానమీ -కలెక్టరుకు సీఎం అభినందనలు -రాష్ట్రమంతటా ఈ పద్ధతి అమలు చేయాలని ఆదేశం

అనకాపల్లి, మార్చి 11, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లను జీరోవేస్ట్ స్కూళ్లుగా మార్చుతూ ఆ జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా అధికారులు చేసిన వినూత్న ప్రయత్నం జిల్లా కలెక్టర్ల సదస్సు దృష్టిని ఆకర్షించింది. జిల్లాలో 114 సంస్థల్లో చెత్త, వ్యర్థాల నిర్వహణను సమర్థ వంతంగా నిర్వహించడంలో జిల్లా కలెక్టర్ వినూత్నంగా వ్యవహరించారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేస్తూ అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లలో ప్రత్యేక ఏర్పాటు చేశారు. ఆ దిశగా ఈ విద్యా సంస్థల్లో ఉన్న చదువుతున్న విద్యార్థులు ఈ చెత్తను పొడి చెత్త, 8వ పేజీలో



# నకిలీ డెత్ సర్టిఫికేట్‌తో దస్తావేజు రిజిస్ట్రేషన్!

## పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన రిజిస్ట్రేషన్ అధికారులు

ఎలమంచిలి, మార్చి 11, ప్రభాతవార్త

నకిలీ డెత్ సర్టిఫికేట్‌తో దస్తావేజు రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యవహారంలో జంపపాలెం గ్రామానికి చెందిన ఎంపీటీసీ శిలపరిశెట్టి ఉమా ఆమె భర్త శిలపరశెట్టి గని మహేష్, కోరిబిల్లి జగదీష్, నూక అప్పా రావుల పై ఎలమంచిలి పట్టణ పోలీస్ స్టేషన్లో క్రిమినల్ కేసు నమోదైనట్లు మంగళవారం రాత్రి పట్టణ ఎస్సై సావిత్రి తెలిపారు. సోమవారం కేసు నమోదు చేసినప్పటికీ ఎలమంచిలి పట్టణ ఎస్సై విషయాన్ని గోప్యంగా ఉంచడం విశేషం. వివరాలు ఇలా ఉన్నాయి పరవాడ మండలం దేశపత్రి పాలెం బాలాజీ నగర్ లేఔట్ లో సర్వేనెంబర్ 291-1,2,3,4,5,6,347-7,11,13,,274-1,2 లో 300 చదరపు గజాల స్థలాన్ని నకిలీ మరణ ధ్రువీకరణ పత్రంతో ఉమా పేరున ఎలమంచిలి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జిపిఏ చేయించు కున్నారు. ఈ అక్రమ రిజిస్ట్రేషన్ ప్రస్తుత వైస్ ఎంపీపీ సిలపరిశెట్టి ఉమా, శరగడంసూర్య ప్రభావతిని తన తల్లిగా పేర్కొంటూ నకిలీ ధ్రువపత్రం సృష్టించుకున్నారు. నిజానికి సరగడం ప్రభావతి బ్రతికే ఉండడం విశేషం. దీనిపై జంపపాలం చెందిన దాడి జగ్గా అప్పలనాయుడు అనకాపల్లి జిల్లా రిజిస్టర్ కు ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. విచారణ అనంతరం ఆ స్థలానికి జరిగిన రిజిస్ట్రేషన్ మోసపూరిత దస్తావేజుగా నిర్ధారించి జిల్లా రిజిస్టర్ బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సిందిగా ఎలమంచిలి సబ్ రిజిస్టర్ ఆదేశించారు. న్యాయ సలహా అనంతరం ఎలమంచి సబ్ రిజిస్టర్ కాయల 8వ పేజీలో

## అభివృద్ధి...సంక్షేమం కూటమితోనే సాధ్యం

గాజువాక,మార్చి 11,ప్రభాతవార్త



జీవీఎంసీ 69వ వార్డు పరిదిలో తుంగ్లాం, కాపు తుంగ్లాం, చుక్కవానిపాలెంలలో సీసీ రోడ్లు, సీసీ కాలువలు, బిటి రోడ్లు ప్రారంభోత్సవ శంకుస్థాపన కార్యక్రమాలకు బుధవారం 69 వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి...సంక్షేమం కూటమితోనే సాధ్యం అని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తుంగ్లాం, కాపు తుంగ్లాం, చుక్కవానిపాలెం, నాయకులు, యువత, సేవా సంఘాల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## కిడ్నీ ఆరోగ్యం కాపాడితేనే జీవన నాణ్యత

### - అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవం మార్చి 12న



డా.రమ్య వేదుల కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్, కిమ్స్ ఐకాన్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ సోసైటీ ఆఫ్ నెఫ్రాలజీ, ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ కిడ్నీ ఫౌండేషన్స్ సంయుక్తంగా 2006 లో అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవాన్ని మొదటిసారిగా నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా మూత్రపిండాల ఆరోగ్యం గురించి అవగాహన పెంచడం మరియు మూత్ర పిండాల వ్యాధి భారాన్ని తగ్గించడానికి నివారణ చర్యలను ప్రోత్సహించడం దీని లక్ష్యం. ప్రతి సంవత్సరం మార్చి రెండవ గురువారం దీనిని పాటిస్తారు. మూత్రపిండాల ఆరోగ్యాన్ని తొడ్పడే ముందస్తు గుర్తింపు, చికిత్స మరియు జీవనశైలి మార్పుల ప్రాముఖ్యతను తెలియజేయడం ముఖ్య ఉద్దేశ్యం. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూత్రపిండాల వ్యాధుల పట్ల అవగాహన పెంచడం, సరైన జీవనశైలితో వాటిని నివారించండని మూత్రపిండాలు రక్తాన్ని శుద్ధి చేయడం, రక్తపోటును నియంత్రిచడం, ఎముకలను ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్రపోషిస్తాయి. అందరికీ మూత్రపిండాల ఆరోగ్యం, ప్రజల సంరక్షణ, వాతావారణాన్ని రక్షించడం అనేది 2026 ప్రపంచ కిడ్ని దినోత్సవం థీమ్ అని కిడ్నీ వ్యాధి తరుచుగా గుర్తించబడకుండానే అభివృద్ధి చెందుతోంది. 8 నుండి 10 శాతం మంది పెద్దలు, ఏదో ఒక రకమైన కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. ప్రతీ సంవత్సరం లక్షలాది మంది కిడ్నీ వ్యాధుల వలన మరణిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధుమేహం లేదా అధిక రక్తపోటు ఉన్నవారు, జన్యుపరమైన కారకాలు, మూత్రపిండాల సమస్యలను పెంచుతాయి, గుండెజబ్బులు లేదా స్ట్రోక్ చరిత్ర ఉన్న వ్యక్తులు, 60 ఏళ్లు పైబడినవారు, అధిక బరువు లేదా ఊబకాయం ఉన్నవారు, మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారు, మూత్ర పిండాల ఇన్ఫెక్షన్ వచ్చే వారు, మూత్రపిండాలను ప్రభావితం చేసే దీర్ఘకాలిక మందులు తీసుకునే వారు పై లక్షణాలు లేనివారు కూడా అప్పుడప్పుడు పరీక్షలు చేయించుకోవడం వల్ల ప్రయోజనం పొందవచ్చు అని మూత్రపిండాల ఆరోగ్యాన్ని అంచనా వేయడానికి రక్త పరీక్షలు, మూత్ర పరీక్ష, ఇమేజింగ్ పరీక్షలు, కిడ్నీ బయాప్సీ మొదలైన పరీక్షలను చేస్తారు. మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఏమి చేయవచ్చని తగినంత నీరు త్రాగాలి, సమతులాహారాన్ని తీసుకోవడం, రక్తపోటు, చక్కెర స్థాయి పర్యవేక్షించుకోవాలని క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ధూమపానం, మద్యపానం మానివేయాలని నొప్పి నివారణ మందులు, ఇతర మందులను ఎక్కువగా తీసుకోవద్దని క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలన్నారు.

## రూ. 19.50 లక్షలతో పైపులైన్ పనులకు శంకుస్థాపన

### తాగునీటి సమస్యకు ముందస్తు చర్యలు :ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక,మార్చి 11,ప్రభాతవార్త



వేసవి దృష్ట్యా నియోజకవర్గంలో తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. జీవీఎంసీ 73వ వార్డు సనత్ నగర్‌లో సుమారు రూ.19.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన తాగునీటి పైపులైన్ నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ భూపతిరాజు సుజాతతో కలిసి ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. దశాబ్దాల కాలం నాటి పాత పైపులైన్లు దెబ్బతినడం వల్ల నీటి సరఫరాకు ఆటంకం కలుగుతోందని, అందుకే వాటి స్థానంలో కొత్త పైపులైన్ల ఏర్పాటుకు నిధులు కేటాయించినట్లు వివరించారు. వార్డుల్లో తాగునీరు, విద్యుత్ దీపాలు, రోడ్లు, కాలువలు వంటి మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో సైబర్ నేరాలకు చెక్

### రూ.22.47 కోట్ల బాధితుల డబ్బు రికవరీ -సత్వర చర్యలతో విశాఖ సిటీ పోలీసుల కీలక విజయం -ప్రజల్లో విశ్వాసం పెంచిన సైబర్ క్రైమ్ విభాగం -సైబర్ క్రైమ్ రికవరీ మేళాలో వివరాలు వెల్లడించిన సీపీ శంఖబ్రత బాగ్చి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



రాష్ట్రంలో సైబర్ నేరాలను అరికట్టడంలో విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనరేట్ కీలక పాత్ర పోషిస్తోంది. ప్రజలు పోగొట్టుకున్న డబ్బును తిరిగి పొందేలా సత్వర చర్యలు తీసుకుంటూ పోలీసు శాఖ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతోంది. వివిధ రకాల సైబర్ మోసాల బారినపడి బాధితులు కోల్పోయిన మొత్తం రూ.22.47 కోట్లను తిరిగి రికవరీ చేయడంలో సైబర్ క్రైమ్ పోలీసులు విజయాన్ని సాధించారు. బుధవారం పోలీస్ సమావేశ మందిరంలో నిర్వహించిన సైబర్ క్రైమ్ రికవరీ మేళాలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి మీడియాకు వివరాలను వెల్లడించారు..

**బాధితులకు భారీ ఊరట**

సైబర్ మోసాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన పోలీసు శాఖ, బ్యాంకులు , సంబంధిత సంస్థల సమన్వయంతో నేరస్థుల అకౌంట్లను వెంటనే ఫ్రీజ్ చేయించి బాధితుల డబ్బును తిరిగి రికవరీ చేయడంలో ముందడుగు వేసింది. సైబర్ మోసాల కేసులపై విశాఖ సిటీ పోలీసులు వేగంగా స్పందించడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అధికారులు తెలిపారు.

**సంవత్సరాల వారీగా రికవరీ**

సైబర్ క్రైమ్ విభాగం కృషితో గత కొన్నేళ్లలో భారీగా డబ్బు రికవరీ అయింది. 2019--2023 వరకు జరిగిన సైబర్ నేరాలకు సంబంధించి రూ.1,10,54,183 లు రికవరీ చేశారు..అలాగే 2024 లో జరిగిన నేరాలకు గాను రూ.3,75,56,655కు, 2025లో నేరాలకు రూ.12,63,01,520 కు ఈ ఏడాది ఇప్పటివరకు జరిగిన నేరాలకు గాను రూ.4,98,42,011లు రికవరీ చేసినట్టు సిపి శంఖబ్రత బాగ్చి తెలిపారు. ఈ మొత్తాన్ని మొత్తం కలిపితే రూ.22.47 కోట్లకు పైగా బాధితులకు తిరిగి అందించినట్లు ఆయన వెల్లడించారు.

**558 మందికి న్యాయం**

సైబర్ నేరాల కేసుల్లో ఇప్పటివరకు మొత్తం 558 మంది బాధితులకు డబ్బు తిరిగి అందించారు. ఇందులో నేషనల్ సైబర్ ఫ్రాడ్ కేసుల్లో 470 మంది, సైబర్ మీడియా సంబంధిత కేసుల్లో 88 మంది లబ్ధి పొందినట్లు వెల్లడించారు.అక్రమంగా పనిచేసే లోన్ యాప్ మోసాలపై కూడా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ తరహా కేసుల్లో రూ.60 లక్షల విలువైన క్రిప్టో కరెన్సీని స్వాధీనం చేసుకుని, మొత్తం రూ.57,24,349.64 విలువైన నిధులను 126 మంది బాధితులకు తిరిగి అందించేలా చర్యలు తీసుకున్నారు.

**సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి**


డిజిటల్ అరెస్ట్ స్కామ్,ఇన్వెస్ట్‌మెంట్/ ట్రేడింగ్ యాప్ మోసాలు,టాస్క్ ఆధారిత ఆన్లైన్ మోసాలు, ఏపీకే/ రిమోట్ యాక్సెస్/ స్క్రీన్ షేరింగ్ మోసాలు, లోన్ యాప్ బెదిరింపులు,సోషల్ మీడియా ఇంపర్సనేషన్ అకౌంట్ టేకోవర్,ఆన్లైన్ బెట్టింగ్/ గ్యాంబ్లింగ్ మోసాలు, క్రిప్టోకరెన్సీ ఆధారిత డబ్బు మళ్లింపులపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు తెలిపారు. సైబర్ మోసాలకు గురైనప్పుడు ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచిస్తున్నారు. ముఖ్యంగా గోల్డెన్ అవర్‌లో ఫిర్యాదు చేస్తే డబ్బు తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అధికారులు తెలిపారు.

**విశాఖ సిటీ పోలీసులకు ప్రశంసలు**

సైబర్ నేరాలపై వేగంగా స్పందిస్తూ బాధితులకు న్యాయం చేయడంలో విశాఖ సిటీ పోలీస్ కమిషనరేట్ ఆదర్శంగా నిలుస్తోంది. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో నేరస్థులను గుర్తించి, బాధితుల డబ్బును తిరిగి అందించడంలో సైబర్ క్రైమ్ విభాగం చేస్తున్న సేవలు ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయి.సైబర్ భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, మోసాలను అరికట్టడంలో విశాఖ సిటీ పోలీసుల కృషి మరింత అభినందనీయమని ప్రజలు పేర్కొంటున్నారు.

## గాజువాక గ్రంథాలయంపై ఆకస్మిక తనిఖీ

గాజువాక,మార్చి 11,ప్రభాతవార్త



ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు వన్నెం రెడ్డి సతీష్ కుమార్ గాజువాక శాఖ గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయ భవనం, పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. కాంపిటేటివ్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం ఆర్ఓ తాగునీటి సౌకర్యం, తాజా పుస్తకాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కోరమండల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ నిర్మించిన స్టడీ సెంటర్‌ను పరిశీలించి గ్రంథాలయ అధికారి బి. సూర్యకళను అభినందించారు. అలాగే డ్రైనేజీ సమస్యను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## వెల్లంకి సర్వీస్ రోడ్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు

ఆనందపురం, మార్చి 11, ప్రభాతవార్త:



మండలంలోని వెల్లంకి సర్వీస్ రోడ్డుపై జాతీయ రహదారుల శాఖ అధికారులు బుధవారం రెండు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు. దీంతో వాహనాల వేగానికి కళ్లెం పడి వెల్లంకి గ్రామం కూడలి వద్ద ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వెల్లంకి సర్వీస్ రోడ్డులో వేగ నియంత్రణ లేక పోవడంతో వాహనాలు మితిమీరిన వేగంతో ప్రయాణిస్తుండటంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ సమస్యను గ్రామానికి చెందిన కాకర సురేష్ కుమార్ తో పాటు గ్రామస్తులు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకొని వెళ్లారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాలతో అధికారులు వెల్లంకి సర్వీస్ రోడ్డుపై రెండు చోట్ల స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు. ఈ మేరకు గ్రామస్తులు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## రబీ సీజన్ వరిపంటకి అగ్గితెగులు రైతులు దిగాలు

పద్మనాభం,మార్చి 11, ప్రభాతవార్త



మండలంలో పలు గ్రామాలలో రబీసీజనులో వేసిన వరిపంటకి అగ్గితెగులు సోకడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. గత సంవత్సరం డిసెంబరు వరకు వర్షాలు కురవడంతో చెరువులు నిండుకుండలా మారాయి. దీంతో రైతులు ఎప్పుడూ లేని విధంగా ఈ సంవత్సరం వరిపంటను పద్మనాభం, మద్ది,కృష్ణాపురం, పాండ్రంగి, అనంతవరం, పొట్నూరు, విలాసఖానపాలెం, విజయరామపురం, రెడ్డిపల్లి, కోరాడ, నర్సాపురం, తదితర గ్రామాలలో వరిపంటను అధిక విస్తీర్ణంలో వేసారు. ప్రస్తుతం ఈ పంట పొట్టదశకు చేరుకొనే సమయంలో అగ్గితెగులు సోకడంతో పంట ఎండిపోతుంది.ఈ తెగులును వ్యవసాయ శాస్త్ర వేత్తలు పరిశీలించి సరైన సూచినలు ఇవ్వక పోవడంతో వేలాది రూపాయలతో పురుగు మందులు కొట్టినా ఈ తెగులు నివారణ కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంటపొలాలలో పర్యటించి అగ్గితెగులును నివారించాలని రైతులు కోరుతున్నారు.

## సోషల్ మీడియా పరిచయం దుర్వినియోగం

### విశాఖ సిటీ సైబర్ క్రైమ్ పోలీసుల చురుకైన చర్య -వాట్సాప్ కాల్‌లతో మహిళను వేధించిన యువకుడు అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



సోషల్ మీడియా ద్వారా పరిచయమైన మహిళను ఫోన్ కాల్స్, మెసేజ్‌లతో వేధింపులకు గురిచేసిన యువకుడిని విశాఖ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుపై వెంటనే స్పందించిన పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 6వ తేదీ మధ్యాహ్నం 12.12 గంటల సమయంలో బాధిత మహిళ మొబైల్‌కు ఒక వ్యక్తి ఫోన్ చేసి పరిచయం పెంచుకున్నాడు. అనంతరం పలుమార్లు ఫోన్ కాల్స్ చేస్తూ, మెసేజ్‌లు పంపుతూ వేధింపులకు పాల్పడినట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వేధింపులపై ఆమె 9 మార్చి 2026న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. విచారణలో నిందితుడు గాజువాక, అశోక్ నగర్ ప్రాంతానికి చెందిన షేక్ వజీర్ (25)గా పోలీసులు గుర్తించారు.ఈ మేరకు నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు పోలీసులు తెలిపారు. సోషల్ మీడియా ద్వారా పరిచయం పెంచుకుని తరువాత మహిళకు ఫోన్ కాల్స్, మెసేజ్‌లతో వేధింపులకు పాల్పడినట్లు విచారణలో తేలింది. సోషల్ మీడియా ద్వారా పరిచయమైన వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని, అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజ్‌లు వస్తే వెంటనే బ్లాక్ చేయాలని పోలీసులు సూచించారు. సైబర్ నేరాల బారిన పడిన వారు 1930 హెల్ప్‌లైన్కు కాల్ చేయడం లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

## రూ.1.80 కోట్లతో 68వ వార్డు అభివృద్ధికి శ్రీకారం

గాజువాక, మార్చి 11,ప్రభాతవార్త



గాజువాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. జీవీఎంసీ 68వ వార్డు పరిధిలో సుమారు రూ.1.80 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. మింది రామాలయం వద్ద వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి వార్డులోనూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. 68వ వార్డులో డ్రైనేజీ, రహదారుల సమస్య తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్పొరేటర్ గుడివాడ అనూష మాట్లాడుతూ.. వార్డులో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ఈ నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విశాఖలో 'ట్రాఫిక్ సోల్జర్స్' వినూత్న కార్యక్రమం ప్రారంభం

### 206 మంది స్వచ్ఛంద సేవకులతో రోడ్డు ప్రమాదాల నివారణకు కొత్త అడుగు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



నగరంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల ను తగ్గించడం, ట్రాఫిక్ నియంత్రణను మెరుగు పరచడం లక్ష్యంగా విశాఖపట్నం సిటీ ట్రాఫిక్ పోలీసులు 'ట్రాఫిక్ సోల్జర్స్' అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ బుధవారం ప్రారంభించారు. మొదటి దశలో 206 మంది ట్రాఫిక్ సోల్జర్స్ సేవలందించనున్నారు.

**జంక్షన్‌లలో ట్రాఫిక్ నియంత్రణకు సహకారం**

ట్రాఫిక్ సోల్జర్స్ ముఖ్యమైన ట్రాఫిక్ జంక్షన్‌లు, పాఠశాలల వద్ద, మార్కెట్లు, ఆసుపత్రుల వద్ద రద్దీ సమయంలో ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులకు సహాయం చేస్తారు. అలాగే పాదచారులు, వృద్ధులు, మహిళలు, చిన్నారులు సురక్షితంగా రోడ్డు దాటేందుకు సహకరిస్తారు.

**రోడ్డు భద్రతపై అవగాహన**

వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగించేలా అవగాహన కల్పించడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వాడకూడదని సూచించడం ట్రాఫిక్ సోల్జర్స్ ప్రధాన బాధ్యతగా ఉంటుంది. అదేవిధంగా సిగ్నల్ జంప్, రాంగ్ పార్కింగ్, రాష్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలను గుర్తించి పోలీసులకు సమాచారం అందిస్తారు.

**అత్యవసర పరిస్థితుల్లో సహాయం**

పండుగలు, ర్యాలీలు, వీఐపీ రాక సమయంలో ట్రాఫిక్ నిర్వహణలో సహకరించడంతో పాటు ప్రమాదాలు లేదా అత్యవసర పరిస్థితుల్లో ప్రథమ చికిత్స అందేలా చూడటం, అవసరమైతే ఎమర్జెన్సీ సేవలకు సమాచారం ఇవ్వడం కూడా వారి బాధ్యతల్లో భాగమని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా సీపీ శంకబ్రత బాగ్చి ఇటీవల నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన సీసీ కెమెరా దృశ్యాలు చూపిస్తూ వాటి కారణాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎడిసిపి ట్రాఫిక్ కె. ప్రవీణ్ కుమార్, ఏసిపి ట్రాఫిక్ ఎస్. వాసుదేవ్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.ఇప్పటి నుండే ట్రాఫిక్ సోల్జర్స్ తమకు కేటాయించిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధుల్లో విధులు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

## ప్రజలకు...ప్రభుత్వానికి పత్రికలేవారధి

### -ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక,మార్చి 11,ప్రభాతవార్త




సమాజ చైతన్యంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం గాజువాకలో ఓ ఫంక్షన్ హాల్ నిర్వహించిన కార్యక్రమంలో 'యూనివర్సల్ న్యూస్' మాస పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పత్రికలు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా నిలుస్తాయన్నారు. వాస్తవాలను నిర్భయంగా ప్రజలకు చేరవేసినప్పుడే పత్రికలకు విలువ ఉంటుందని పేర్కొన్నారు. యువ సంపాదకుడు విజయ్‌ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ప్రసాదుల శ్రీనివాస్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 'దీర్ఘాయుష్మాన్ యాప్' ఉచిత సేవలను ప్రారంభించిన సినీనటులు సుమన్

ఆరిలోవ, మార్చి 11, ప్రభాతవార్త



ప్రాణాపాయం నుంచి కాపాడటమే దీర్ఘాయుష్మాన్ యాప్ ముఖ్య లక్ష్యమని సినీ నటులు సుమన్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆరిలోవ హెల్త్ సిటీ ప్రాంగణంలో ఉన్న మెడీసీ హాస్పిటల్‌లో 'దీర్ఘాయుష్మాన్ యాప్' ఉచిత సేవలు ప్రారంభించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినీనటులు సుమన్ హాజరయ్యారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వృద్దులు, చిన్నారులు, మహిళలు కొన్ని సమయాలలోనే అత్యవసర చికిత్స అవసరం ఉంటుందని, ప్రమాద ఘటనలో జరిగే సమయంలో కొందరు అంబులెన్స్‌లకు ఫోన్ సమాచారం ఇచ్చినప్పటికీ ట్రాఫిక్ జామ్ సమస్య తో పాటు మారుమూలల ప్రాంతాలకు రవాణా సౌకర్యం లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతూ ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. కానీ బైక్ అంబులెన్స్ ద్వారా నరుసుల తో పాటు వైద్యుడిని కూడా దీర్ఘాయుష్మాన్ యాప్ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 8340000108 సంప్రదించడంతో బైక్ అంబులెన్స్ ఎక్కడున్నా వచ్చి అత్యవసర వైద్య సేవలో పొందేందుకు బహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం గర్వకారణమని తెలిపారు. దీర్ఘాయుష్మాన్ సంస్థ వ్యవస్థాపకులు మద్దినేని రవిచంద్ర , మెడీసీ ఎండి డాక్టర్ శిరీష రాణి మాట్లాడుతూ.. వైద్య విభాగానికి సంబంధించిన అనేక ఇతర సేవలను నేరుగా ఇంటి వద్ద పొందే అవకాశం కనిపిస్తున్నామన్నారు. ఆధునిక వైద్య సాంకేతిక పరికరాలతో ఇంటి వద్ద ఎక్కడ అవసరమైతే అక్కడ వైద్య సేవలను అందించాలని లక్ష్యంతో దీర్ఘాయుష్మాన్ ఉచిత సేవలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఇది ఎంతగానో ఉపయోగకరమని తెలిపారు.

## చురుగ్గా రెడ్డివారి, గొలగాని వారి కళ్లాల తారురోడ్డు పనులు

పద్మనాభం, మార్చి 11, ప్రభాతవార్త



మండలంలో రేవిడి, పొట్నూరు గ్రామా పంచాయితీల పరిధిలో ఉన్న రెడ్డివారి, గొలగాని వారి కళ్లాల తారురోడ్ల పనులు చురుగ్గా సాగుతున్నాయి.గతంలో ఐదు సంవత్సరాల పాటు గతుకుల రోడ్లపై ప్రయాణం రైతులు నరకయాతన పడ్డారు.అయితే ఆయా గ్రామాల ప్రజలు కోరిన మేరకు నాయకులు చొరవతో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఒక్కొక్క రోడ్డును తారురోడ్డుగా అభివృద్ధి చేయడానికి ఏభై లక్షల రూపాయలు మంజూరు చేసారు. ఈ నెలాఖరకి రోడ్లును పూర్తి చేయాలని అధికారుల ఆదేశాలతో రోడ్ల పనులు వేగవంతమయ్యాయి. మరో వారం రోజులలో ఈ రోడ్లు పూర్తవుతాయని నాయకులు తెలిపారు.

## జూ పార్క్ చేరుకున్న కొత్త నేస్తాలు

ఆరిలోవ, మార్చి 11, ప్రభాతవార్త



నందన కానన్ జులాజికల్ పార్క్ భువనేశ్వర్, విశాఖ ఇందిరాగాంధీ జులాజికల్ పార్క్ జరిగిన జంతు మార్పిడి ఒప్పందంలో భాగంగా విశాఖ జూకి కొత్త నేస్తాలు వచ్చాయి. ఈ జంతు మార్పిడి కార్యక్రమంలో భాగంగా స్వాంప్ డీర్ నాలుగు కొమ్ముల జింక, ఫోర్ - హార్న్డ్ ఆంటిలోప్, అస్సామీస్ మకాక్, మౌస్ డీర్, ఘరియల్ జంతువులను విశాఖ జూ పార్క్ స్వీకరించగా ప్రతిగా రింగ్టైల్డ్ లేమూర్, అడవి కుక్క, సల్ఫర్ క్రేస్టెడ్ కాకటూ, బోనేట్ మకాక్, నిల్గాయ్ జంతువులను నందన కణం జులా జికల్ పార్క్ భువనే శ్వర్‌కు పంపించారు. విశాఖ జూ పార్క్‌కి వచ్చిన కొత్త





నేస్తాలు సందర్శికులకు ప్రత్యేక ఆకర్షణంగా నిలుస్తూ భారతదేశంలో ఉన్న వన్యప్రాణుల అద్భుత వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తున్నాయి. అద్భుతమైన కొమ్ములతో ప్రసిద్ధి చెందిన సాధారణంగా చిత్తడి నివాసాలను ఇష్టపడే స్వాంప్ డీర్‌ను, ప్రపంచంలో నాలుగు కొమ్ములు కలిగిన ఏకైక ఆంటి లోప్ అయినా అరుదైన ఫోర్ - హార్న్డ్ ఆంటిలోప్ను, తన తెలివితేటలు సామూహిక ప్రవర్తనకు ప్రసిద్ధి చెందిన చురుకైన అస్సామీస్ మకాక్‌ను, అలాగే అత్యంత చిన్న కుంభ జంతువులలో ఒకటైన సిగ్గు దాచుకునే స్వభావం గల చిన్న మౌస్ డిర్ను సందర్శికులు చూడగలరు. జూ పార్క్ చేరుకున్న జంతువులను ప్రామాణిక విధానాల ప్రకారం క్వారంటైన్ టైంలో ఉంచారు. క్వారంటైన్ కాలం పూర్తయిన తర్వాత వాటిని సందర్శిగల కోసం వారి సంబంధిత ఎంక్లోజర్లలో ప్రదర్శించబడతాయి.

## వడ్లపూడి సచివాలయంలో విందు

గాజువాక,మార్చి 11,ప్రభాతవార్త



ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువ చేయాలని ప్రభుత్వం గ్రామ వార్డు సచివాలయం ఏర్పాటు చేస్తే చేవలు అందించవలసిన సిబ్బంది పార్టీలు చేసుకుంటూ ఎంజాయ్ చేస్తుండడం పై స్థానికల ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాకినాడ హాస్పిటల్‌లో కూడా నర్సింగ్ సిబ్బంది ప్రజలకు సేవ చేయకపోవడం డాన్సులు వేయడం వారిని ఉన్నతాధికారులు సస్పెండ్ చేసిన ఘటన మరక ముందే గాజువాక జోనల్ పరిధిలో వడ్లపూడి సచివాలయంలో బుధవారం పార్టీల చేసుకోవడం సిగ్గుచేటు అని పలువురు విమర్శిస్తున్నారు. ప్రజలకు సేవ చేయవలసిన అధికారులే కార్యాలయాన్ని హోటల్‌గా మార్చడం సిగ్గుచేటు అని ప్రజల ప్రజా సంఘాల వాపోతున్నాయి. విధులు సక్రమంగా నిర్వహించవలసిన సిబ్బంది జల్సాలు చేసుకోవడం ఏమని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏదైనా పార్టీ చేసుకోవాలంటే ఏ హోటల్ లోనే చేసుకోవాలి గాని, పబ్లిక్‌గా ప్రభుత్వ కార్యాలయంలో చేసుకోవడమేటని ప్రజల మండి పడుతున్నారు. ఇలాంటి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోపోతే మరి కొంతమంది ఇలాగ తయారవుతారని ప్రజలు ప్రజా సంఘాల మండిపడుతున్నాయి.

## బాధిత యువకుడికి న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్ ముట్టడి

### మూడోరోజుకు చేరిన బాధితుల ఆందోళన

ఆనందపురం, మార్చి 11, ప్రభాతవార్త:




యువతి యువకుడి ప్రేమ వ్యవహారం నేపథ్యంలో యువకుడిపై జరిగిన దాడి ఘటనలో నిందితులను వెంటనే అరెస్టు చేసి హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఆనందపురం పోలీస్ స్టేషన్ వద్ద బాధిత కుటుంబ సభ్యులు చేపట్టిన ఆందోళన బుధవారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. ఆనందపురం పోలీస్ స్టేషన్ కు బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు చేరుకొని పోలీస్ స్టేషన్ ను ముట్టడించడానికి ప్రయత్నించగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆనందపురం మండలంలోని చందక గ్రామానికి చెందిన తాడివాడ సాయి (22)కు మండలంలోని పాలవలసకు చెందిన ఓ యువతితో ప్రేమ వ్యవహారం నడుస్తోంది. దీంతోనే ఆ యువకుడిపై ఇటీవల కొందమంది దాడి చేసి తీవ్రంగా గాయపర్చగా ఆపస్మారక స్థితికి చేరుకోవడంతో అస్పత్రిలో చేర్చారు. ఆ యువకుడు ప్రస్తుతం చావు బతుకులు మధ్యకొట్టుమిట్టాడు తున్నాడు. ఈ ఘటనపై ఆనందపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా నిందితులను అరెస్టు చేయలేదని ఆరోపిస్తూ బాధిత కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొదటి రోజు నుంచే ధర్నా చేపట్టిన కుటుంబ సభ్యులు, మూడో రోజుకూ పోలీస్ స్టేషన్ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగించారు. దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొనడంతో విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని కేసును వేగవంతంగా దర్యాప్తు చేసి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బాధిత కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆనందపురం సిఐ వాసునాయుడు, పద్మనాభం సీఐ శ్రీధర్ సంఘటన జరిగిన ప్రాంతానికి వెళ్లి సమగ్ర విచారణ జరిపినట్టు స్థానిక పోలీసులు తెలిపారు.

ong-10_ong-10.qxd 3/11/2026 11:17 PM Page 1






# మంచినీటిలో మురుగునీరు..

- చోడవరం ప్రజల ప్రాణాలతో ఆటబానయ్య
కోనేరు వీధిలో కలుషిత తాగునీరు
- పంచాయతీ నిర్లక్ష్యంపై ప్రజలు తీవ్రఆగ్రహం

**చోడవరం, మార్చి 11, ప్రభాతవార్త**

చోడవరం పట్టణంలోని బానయ్య కోనేరు వీధిలో త్రాగునీటి సమస్య తీవ్రంగా మారింది. గత కొన్ని నెలలుగా వాటర్ ట్యాంక్ నుండి సరఫరా అవుతున్న త్రాగునీటి పైపుల ద్వారా మురుగు నీరు కలిసిన కలుషిత నీరు వస్తుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగడానికి వచ్చే నీటిలో నల్ల మట్టి, మురుగు పదార్థాలు కనిపిస్తుండటంతో ప్రజలు ఆ నీటిని వాడటానికే భయ పడుతున్న పరిస్థితి నెలకొంది. స్థానికుల సమాచారం ప్రకారం త్రాగునీటి పైపులైన్‌లో లీకేజీలు ఉండటంతో సమీపంలోని మురుగు కాలువల నీరు పైపుల్లోకి చేరి త్రాగునీటిలో కలుస్తోందని తెలిపారు. ఫలితంగా ఇంటింటికీ వచ్చే మంచినీరు పూర్తిగా కలుషితమై దుర్వాసన వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కలుషిత నీటిని తాగడం వల్ల గత కొన్ని నెలలుగా చిన్న పిల్లలు, పెద్దలు జ్వరం, కడుపునొప్పి, వాంతులు, చర్మవ్యాధులు, కిడ్నీ సంబంధిత సమస్యలు వంటి అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల పాలవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన పంచాయతీ అధికారులు మాత్రం ఈ సమస్యపై సరైన పర్యవేక్షణ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. వార్డు మెంబర్ నేమాల ధనలక్ష్మి మాట్లాడుతూ ఈ సమస్యపై పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రజలకు అందుతున్న నీటిలో మురుగు నీరు కలుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజలు కిడ్నీ వ్యాధులు వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. స్థానికుల సమాచారం ప్రకారం గత ఒక నెలలోనే రెండు నుంచి మూడుసార్లు ఇదే సమస్య తలెత్తిందని తెలిపారు. పైపులైన్‌లలో లీకేజీలు ఉండటంతో మురుగు కాలువల నీరు పైపుల్లోకి చేరి త్రాగునీరు పూర్తిగా కలుషితమవుతోందని చెప్పారు. కొన్ని



సందర్భాల్లో నీటిలో దుర్వాసన కూడా రావడంతో ప్రజలు తాగడానికి భయపడుతున్నారని తెలిపారు. త్రాగడానికి వేరే మార్గం లేకపోవడంతో చాలా మంది అదే కలుషిత నీటిని వాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీనివల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్రాగునీటి సమస్యపై పంచాయతీ అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడం ప్రజల ఆగ్రహానికి కారణమవుతోంది. ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారిన ఈ సమస్యపై వెంటనే స్పందించి త్రాగునీటి పైపులైన్‌ను పూర్తిగా పరిశీలించి లీకేజీలను సరిచేసి శుద్ధి చేసిన మంచినీటిని అందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించడం పంచాయతీ అధికారుల ప్రధాన బాధ్యత అయినప్పటికీ బానయ్య కోనేరు వీధిలో పరిస్థితి మాత్రం దీనికి విరుద్ధంగా కనిపిస్తోంది. వెంటనే అధికారులు స్పందించి ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించకపోతే ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## ఘనంగా నూకాంబిక అమ్మవారికి సారె సమర్పణ

**అనకాపల్లి మార్చి11: (ప్రభాతవార్త)**





ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో కొత్త అమావాస్య జాతరలో భాగంగా బుధవారం వేల్పుల వీధి శ్రీ గౌరీ పరమేశ్వరుల కమిటీ ఆధ్వర్యంలో శ్రీ నూకాంబిక అమ్మవారికి మహిళలు పసుపు కుంకాలు, వివిధ రకాల పిండి వంటలు తయారుచేసి ఊరేగింపుగా ఆలయాలు చేరుకొని అమ్మవారికి సారె సమర్పించారు. ఆలయ అధ్యక్షులు గరికి వెంకట్రావు సెక్రటరీ నానేపల్లి రవి, కోశాధికారి పోతల రమణ, వీరి పెద్దలు వీరిని దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్ ఘనంగా సత్కరించారు. ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్ కుమార్, దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్ కుమార్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, తదితరులు పాల్గొన్నారు

## భారీ వాహనాలకు కళ్లెం.. అపరాధ రుసుం విధింపు..

- నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు :సిఐ "మురళి"

**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**



టోల్ ప్లాజా ను తప్పించుకునే విధంగా భారీ వాహనదారులు పక్కమార్గాల్లో వస్తున్న సందర్భంలో విషయం తెలుసుకున్న సీఐ జూరెడ్డి మురళి ఆ వాహనాలకు కళ్లెం వేసేందుకు సిద్ధమయ్యారు. బుధవారం వేంపాడు వైపు అధికలోడుతో వెళ్తున్న రెండు లారీలను పట్టుకున్నారు. ఆ వాహనాలకు సంబంధించిన పూర్తిస్థాయి వివరాలు పరిశీలించిన సీఐ మురళి ఆర్టిఏ తదుపరి చర్యలకు ఆదేశించారు. లారీలో ఉన్న లోడ్ ఆధారంగా ఆర్టిఏ రెండు లారీలకు కలిసి 1,50,000 అపరాధ రుసుము విధించారు. నిబంధనలను అతిక్రమించి ఏ ఒక్కరు ప్రయత్నించిన చర్యలు తప్పని హెచ్చరించారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బోదుపు గోవింద్..





**ఎలమంచిలి మార్చి 11 ప్రభాతవార్త:**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి కార్యాలయంలో మాజీ ఎంపీపీ బోదుపు గోవింద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా బాధ్యత ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎలమంచిలి నియోజకవర్గ సంబంధించిన పార్టీ కార్యక్రమాలపై అధినాయకులతో చర్చించారు. జగన్మోహన్ రెడ్డి గోవింద్ తో కార్యకర్తలతో మమేకమై పార్టీని మరింతకు ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఉన్నారు.

## మాజీ సీఎం జగన్‌ను కలిసిన వైసిపి నేత జానీ

**అనకాపల్లి మార్చి 11 :(ప్రభాత వార్త)**



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి లో ఆయన కార్యాలయంలో అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షులు, 82వ వార్డు ఇన్చార్జి మందపాటి జానకిరామరాజు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయక ర్త మలసాల భరత్ కుమార్ , వైఎస్ఆర్ సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ లు సమక్షంలో కలిసి ఆప్యాయంగా పలకరిస్తూ కుశల ప్రశ్నలు వేసుకున్నారు.

## లోవపాలెంలో సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన పిఎసిఎస్ చైర్మన్

**(రాంబిల్లి మార్చి 11 ప్రభాతవార్త)**

రాంబిల్లి మండలం జెడ్. చింతువా శివారు లోవపాలెం గ్రామంలో పిఎసిఎస్ చైర్మన్ ఎరిపల్లి చిట్టిబాబు సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు రోడ్లు భవనాల శాఖ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు చొరవతో గ్రామాలలో సిసి రోడ్లు వేయగలుగుతున్నామని అన్నారు, సుమారు పది లక్షల వ్యయంతో ఎన్టీఆర్ కాలనీ కి సీసీ రోడ్డు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు, కూటమి ప్రభుత్వంలో ఒక ఇల్లు ఉన్న రోడ్డు, మంచినీరు, కరెంటు ఇచ్చే దిశగా పనిచేస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో రాంబిల్లి మండల జనసేన అధ్యక్షుడు పప్పల నూకన్న దొర,మండల తెలుగు యువత ఎరిపల్లి అజయ్, జిరాయితి చింతువా తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెల్లూరి ఆనంద్, రాంబిల్లి మండలం జనసేన పార్టీ కోర్ కమిటీ సభ్యుడు ఎరీపల్లి సత్తిబాబు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులపై ఎంపీడీవో చైతన్య సమీక్ష!

**(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)**



మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులపై ఎంపీడీవో చైతన్య తన కార్యాలయంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు జరుగుతున్న పనులు విషయమై ఏపీవో భాగ్యలక్ష్మి పూర్తి వివరాలను తెలియజేశారు. ఆ మేరకు పని దినాలు సంఖ్యను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని ఎంపీడీవో చైతన్య సూచించారు.

## జనసేన ఆవిర్భవ దినోత్సవ వేడుకలు విజయవంతం చేయాలి

**అనకాపల్లి మార్చి 11: (ప్రభాతవార్త)**



జననాయకుడు, జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ మార్చి 14న జరగనున్న 13 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి భీమర శెట్టి రామ్ కి పిలుపునిచ్చారు. మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పిలుపుమేరకు బుధవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్ కి నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి లో ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పట్టణ, మండల కేంద్రాలు, పంచాయతీల స్థాయిలో జనసేన శ్రేణులు వేడుకలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. పార్టీ పతాక ఆవిష్కరణతో పాటు సేవా కార్యక్రమాలను చేపట్టాలని ఆయన సూచించారు.

## మేము.. పదో తరగతి పరీక్షలకు సిద్ధం.!

**(అడ్డరోడ్డు, ప్రభాతవార్త)**



మండలంలోని ఈనెల 16వ తేదీ నుంచి అత్యంత ప్రతిష్టంగా జరగబోతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు మేము సిద్ధమంటూ మండలంలోని దేవవరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు ఆధ్వర్యంలో హాల్ టికెట్లు పట్టుకొని కనిపించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా పదో తరగతి పరీక్షల్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని ఏకైక లక్ష్యంతో అటు విద్యాశాఖను ఇటు అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అధికారులకు బాధ్యతలు అప్పచెప్పుతూ అప్పచెప్పుతూ వంద రోజులు ప్రణాళికను అధిగమించే విధంగా చర్యలు చేపట్టిన విషయం తెలిసినదే.! ఆ విధంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సారధ్యంలో విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు, ఉప విద్యాశాఖ అధికారి అప్పారావు, ఆయా మండల ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో ముందడుగు వేస్తూ అనకాపల్లి జిల్లా రాష్ట్ర జాబితాలో మొదటి స్థానంలో రిజల్ట్ సాధించే విధంగా ముందడుగులు వేశారు. ఆ విధంగా 10వ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్నారు. బుధవారం నుంచి ఆయా పాఠశాలల నుంచి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకుంటూ పూర్తిస్థాయిలో పరిశీలన చేసుకుంటున్నారు. ఈ మేరకు ఎంఈఓ నరేష్ ,అదనపు ఎంఈఓ నాగన్న దొర, ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు, శ్రీలక్ష్మి ,సంధ్య లతోపాటు పెద్ద బోధిగలం ప్రధానోపాధ్యాయురాలు జయశ్రీలు మాట్లాడుతూ అటు ఉపాధ్యాయులు ఇటు విద్యార్థులు తల్లిదండ్రులు మంచి ఫలితాలు సాధించాలనే ఉద్దేశ్యముతో ఎంత కృషి చేశారని ఈ సందర్భంగా తెలిపారు.

## సర్వైకల్ క్యాన్సర్ నివారణ కొరకు హెచ్‌పివి వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించుకోవాలి

**(ఎస్.రాయవరం మార్చి 11 ప్రభాతవార్త)**



మండలం లో సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దేశవ్యాప్తంగా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ 14 సంవత్సరం ఆడపిల్లలకు సర్వైకల్ క్యాన్సర్ నివారణ కోసం బుధవారం హెచ్‌పివి వ్యాక్సిన్ మెడికల్ ఆఫీసర్ డా. వాసంతి 14 సంవత్సరముల విద్యార్థినులకు వ్యాక్సిన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సర్వైకల్ క్యాన్సర్ నివారణ కోసం తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించుకోవాలని ఈ వ్యాక్సిన్ సర్వసిద్ధి ప్రాథమిక ఆసుపత్రిలో అందుబాటులో ఉందని ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఈ వ్యాక్సిన్ మూడు నెలల వరకు ఈ వ్యాక్సిన్ విద్యార్థిలకు వేస్తామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేదిక్ డాక్టర్ సుజాత.సర్పంచ్ గణేష్.మాజీ సర్పంచ్ పడమట సతీష్.గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షుడు గోవింద్. ఆరోగ్య విస్తరణాధికారి తంటపురెడ్డి నాగేశ్వరరావు. వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనవాణి కార్యక్రమంలో అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...

**ఎలమంచిలి ,మార్చి 11, ప్రభాతవార్త:**



పట్టణంలోని జిల్లా పరిషత్ ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం నియోజకవర్గస్థాయి జనవాని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొని ప్రజా వినతలను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ జనవాని కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి వచ్చిన వినతులను సత్వరము బహిష్కరించాలని ఒకసారి జనవాని కార్యక్రమంలో సమస్యలపై వచ్చినవారు తిరిగి మల్ల రాకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. మునగపాక, అచ్చుతాపురం, రాంబిల్లి, ఎలమంచిలి నుండి పలు సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ కు అర్జీలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజాన శేషు, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, కర్రీ ఝాన్సీ, చిట్టిబాబు, లాలం సోమినాయుడు, వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన ఎంపీపీ రాజన శేషు..

**ఎలమంచిలి మార్చి 11 ప్రభాతవార్త:**



మండలంలోని ములకలాపల్లి గ్రామంలో బుధవారం గ్రామపంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన చేసిన ఎంపీపీ రాజాన శేషు. ఈ సందర్భంగా ఎంపీపీ రాజాన శేషు మాట్లాడుతూ గ్రామాలలో పంచాయతీలకు నూతన భవనాలను నిర్మించే విధంగా ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సచివాలయాన్ని ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ పథకం కింద ఏడు లక్షల రూపాయలు, ఆర్ జి ఎస్ ఏ విధులు నుండి 25 లక్షల రూపాయలు మంజూరయ్యాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ నాయకులు లాలం సోమినాయుడు, ములకలపల్లి జనసేన నాయకులు అచ్యుతరావు, శివ , కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏర్పాటుచేసిన అల్పాహార సమావేశం లో ఎంపీ "గొల్ల బాబురావు"

**(విశాఖపట్నం ,ప్రభాతవార్త)**



ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పలు రాష్ట్రాల ఎంపీలకు ఏర్పాటు చేసిన అల్పాహార కార్యక్రమంలో సహచర ఎంపీలతో కలిసి పాల్గొన్నా గొల్ల బాబురావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, హర్యానా, ఉత్తరప్రదేశ్ , పంజాబ్ రాష్ట్రాలకు చెందిన ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇతర పార్లమెంట్ సభ్యులతో ఆత్మీయంగా చర్చలు జరిపి, దేశ అభివృద్ధి , ప్రజా సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై అభిప్రాయాలు పంచుకోవడం జరిగింది. ఈ ఆత్మీయ ఆతిథ్యానికి రాష్ట్రపతి కి హృదయపూర్వక కృతజ్ఞతలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు తెలిపారు.

## నూకాంబిక అమ్మవారికి హుండి ఆదాయం లెక్కింపు

**అనకాపల్లి మార్చి 11 (ప్రభాతవార్త)**



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం అనకాపల్లి గవరపాలెం లో కొలువై ఉన్న శ్రీ నూకంబిక అమ్మవారి హుండీ ఆదాయం బుధవారం ఆలయ ప్రధాన మండపంలో లెక్కించారు. జనవరి 8వ తేదీ నుండి మార్చి 11వ తేదీ వరకు 62 రోజులకు భక్తులు అమ్మవారికి సమర్పించిన ముడుపులు, కానుకలు సమర్పించుగా వచ్చిన ఆదాయం నగదు రూపంలో రూ 27 లక్షల 11 వేల 713 రూపాయలు , బంగారం 11 గ్రాములు , వెండి 550 గ్రాములు వచ్చినట్లుగా దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యళ్ళశ్రీధర్, జిల్లా సహాయ కమిషనర్ కేఎల్ సుధారాణి, దేవాదాశాఖ ఇన్స్పెక్టర్ వసంత కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడ్రాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, హుండీల లెక్కింపునకు దేవస్థానము సిబ్బంది, పూజారులు, శ్రీవారిసేవ సభ్యులతోను, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, గవరపాలెం బ్రాంచ్ సిబ్బంది, అనకాపల్లి టౌన్ పోలీసు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.


**రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. వార్తలో పనిచేయుటకు రిపోర్టర్లు కసింకోట ఏరియాలో కావలెను.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో 16-03-2026 సోమవారం ఉదయం 10గం.కు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**వార్త కార్యాలయం**

జీవీఎంసీ ఎలిమెంటరీ స్కూలు ఎదురుగా, దుర్గా గణపతి గుడి వెనుక రోడ్డు, సీతమ్మపేట, విశాఖపట్నం, ఫోన్ నెం. 9848306312

# పశువైద్య కళాశాలకు ఎనిమిది మంది అధ్యాపకులు నియామకానికి ప్రభుత్వం అనుమతి

గరివిడి మార్చి,11 ప్రభాతవార్త

గరివిడి పశువైద్య కళాశాలలో ఎనిమిది మంది కాంట్రాక్టు పశువైద్య ప్రొఫెసర్లు నియామకానికి ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. గరివిడి పశువైద్య కళాశాలకు వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బృందం పరిశీలనకు వచ్చే సందర్భంలో అధ్యాపకులు కొరత ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు తిరుపతి పశువైద్య విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు గరివిడి పశువైద్య కళాశాలలో అధ్యాపకులు నియామకం చేపట్టాలని ప్రభుత్వానికి కోరారు. విశ్వవిద్యాలయ అధికారులు వినతి మేరకు అధ్యాపకులు కొరత ఉన్న నేపథ్యంలో తాత్కాలిక ప్రాతిపదికన 8 మంది అధ్యాపకులు నియామకానికి ఉత్తర్వులు జారీ అయ్యాయి. 8 మంది అధ్యాపకులు నియామకంతో విద్యార్థులకు ఊరట లభించే అవకాశం ఉంది. ఇదిలాఉండగా తిరుపతి, గన్నవరం పశువైద్య కళాశాలలకు గరివిడి పశువైద్య కళాశాల నుండి 22 మంది అధ్యాపకులు మళ్ళీ డెప్యుటేషన్ పై వెళ్లేందుకు అనుమతులు తిరుపతి పశువైద్య విశ్వవిద్యాలయ అధికారులు నుండి అందాయి. ఒక పక్క అధ్యాపకులు కొరత నేపథ్యంలో కొత్తగా 8 మంది అధ్యాపకులు ని తాత్కాలిక ప్రాతిపదికన నియామకం చేపట్టడం, మరోపక్క ఇక్కడ ఉన్న అధ్యాపకులు ని డెప్యుటేషన్ పై గన్నవరం, తిరుపతి కళాశాలలకు పంపించడం పై విద్యార్థుల్లో ఒకింత అసహనం చోటుచేసుకుంటుంది. కాగా గరివిడి పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కేన శ్రీను ప్రభాత వార్త తో మాట్లాడుతూ తిరుపతి, గన్నవరం పశువైద్య కళాశాలల్లో పి జి ఉన్న నేపథ్యంలో అక్కడ బోధనావసరాలు దృష్ట్యా తాత్కాలికంగా ఇక్కడ అధ్యాపకులు ని అక్కడికి డెప్యుటేషన్ పై పంపిస్తున్నామన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఆయా కళాశాలల్లో ఉండటం వలన ఫైనల్ ఇయర్ లో బోధకులు అవసరార్థం తాత్కాలికంగా పంపిస్తున్నామని అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కేన స్పష్టం చేశారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించి ఎంపిడిఓ

మెరకముడిదాం, మార్చి,11 ప్రభాతవార్త



మండలం గ్రామాల్లో వేతనదారులతో ముచ్చటించిన కొర్లాం గ్రామం, ఇప్పల వలస గ్రామం ఈ సందర్భంగా వారు వేసవి కాలంలో పని ప్రదేశాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చర్చించారు. పని ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచనలు జారీ చేశారు. అవినీతికి ఆస్కారం లేకుండా అంకితభావంతో పని చేయాలని వేతనదారులకు, సిబ్బందికి సూచించారు. అతను తీసుకున్న బాధ్యతకు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అందరూ భావిస్తున్నారు. ఉపాధి హామీ పథకంతో సంబంధమున్న సిబ్బందితో పాటు ప్రజా ప్రతినిధులు కూడా బాధ్యత వహించడంవలన పనిలో గుణాత్మకమైన మార్పులు వస్తాయని మండల అభివృద్ధి అధికారి వారు తెలిపారు.

# నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి: ఎంపీపీ ఇప్పిలి



చీపురుపల్లి మార్చి 11 ప్రభాతవార్త

వేసవికాలం సమయంలో గ్రామాలలో ఎటువంటి నీటి ఎద్దడి లేకుండా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని చీపురుపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు ఇప్పిలి వెంకట నరసమ్మ అధికారులకు సూచించారు. బుధవారం నాడు చీపురుపల్లి మండలంలోని పలు గ్రామాలలో పర్యటించనున్న సమ్మర్ క్రాస్ ప్రోగ్రాం వాహనాన్ని జండా ఊపి ఎం.పి.పి. ఇప్పిలి వెంకటనరసమ్మ ప్రారంభించారు. చీపురుపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవర్ణలో స్థానిక మండల అభివృద్ధి అధికారి ఐ.సురేష్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో త్రాగునీటి బోర్లు మరమ్మతలు కావడం వలన గ్రామాలలో నీటి కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఇప్పిలి అనంతం, జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, స్థానిక సర్పంచ్ మంగళగిరి సుధారాణి, పతివాడ రాజారావు, మండల విప్ అధికార్ల శ్రీనుబాబు, ప్రజాప్రతినిధులు మాజీ జడ్పీటీసీ మీసాల వరాహల నాయుడు, బెల్లాన వంశీ కృష్ణ, రేవల్ల సత్తిబాబు, ఎంపీటీసీలు గెరిడి రామదాసు, ముళ్ళు పైడిరాజు, కర్ణపు అది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం యధావిధిగా కొనసాగించాలి

పాచిపెంట, మార్చి 11, ప్రభాతవార్త



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, పాత పద్ధతిలో కొనసాగించాలని, కేంద్రం చేసిన కొత్త చట్టాన్ని రద్దు చేయాలని సిపిఎం డిమాండ్ చేశారు. పథకంలో చేసిన మార్పులను, కూలీలకు, రైతులు కు కలిగిన నష్టాన్ని వివరిస్తూ జిల్లా వ్యాప్తంగా ప్రచార కార్యక్రమంలో భాగంగా సిపిఎం పార్టీ మండలంలో పాంచాలి నుండి ప్రారంభించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ వై నాయుడు ఉపాధి కూలీలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు వెనుకబడి ఉన్న జిల్లాలలో మన్యం జిల్లా కూడా ఉంది, వలసలు ఎక్కువగా ఉన్న, కంపెనీలు తక్కువగా ఉన్న ప్రాంతం, ఉన్న కంపెనీలు మూతబడి ప్రాంతంగా మన్యం జిల్లా ఉందన్నారు. ఈ జిల్లాలో ఉన్న కొద్దిపాటి వ్యవసాయం మినహా మరో ఉపాధి అవకాశాలు లేవని గుర్తు చేశారు. కేంద్రం చేసిన కొత్త చట్టం, నిధులు కుదిశీచడం, పని దినాలు కుదించడం, తద్వారా ఉపాధి కూలీలకు కనీస కూలి గిట్టుబాటు కాని పరిస్థితి ఉందన్నారు. ఆ కారణం చేత ప్రచారం సిపిఎం నిర్వహిస్తూ, ఈనెల 13వ తేదీన కలెక్టరేట్ వద్ద కూలీలందరినీ కదిలి రావాలని కోరారు. జిల్లా సిపిఎం పార్టీ సభ్యులు ఎం శ్రీను, కె.ఈశ్వరరావులు మాట్లాడుతూ కూలీలకు మౌలిక సదుపాయాలైన మజ్జిగ, టెంట్లు, నీరు, పనిముట్లు, ఈ కాలంలో అందడం లేదని, ఇలాంటి తరుణంలో బడ్జెట్ పెంచి, పథకానికి మరిన్ని హక్కులు ఇవ్వాల్సిన కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు, రెండు ఉన్న హక్కులు కోల్పోయేలా నిర్ణయాలు చేస్తున్నారని వారన్నారు. చివరకు మహాత్మా గాంధీ పేరుని కూడా వివాదం చేసి, పేరు మార్చారని అన్నారు. ఉపాధి కూలీలు అందరూఐక్య మై పోరాటం చేసి మాత్రమే ఈ నిర్ణయాలు ఆపగలరని అన్నారు. పాంచాలి నుండి గురునాయుడుపేట, మోసూరు, గరెల్ల వలస, పాచిపెంట,కొత్తవలస, గడి వలస, తోటవలస విశ్వనాధపురం, ప ఋకు వలస లలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సిపిఎం నేతలు గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కురుపాం సి హెచ్ సి లో ఫైర్ మాక్ డ్రిల్



కురుపాం మార్చి11 ప్రభాతవార్త.

ఆసుపత్రి పరిసరాల్లో అగ్ని ప్రమాదాల సమయంలో అవగాహన, సిద్ధతను పెంపొందించేందుకు కురుపాం సిహెచ్ సి లో ఫైర్ మాక్ డ్రిల్ ని నిర్వహించారు. బుధవారం భద్రగిరి ఫైర్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో సిహెచ్‌సి లో ఒక ఫైర్ మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ డ్రిల్‌లో ఎమర్జెన్సీ రెస్పాన్స్ విధానాలు, ఖాళీ చేయించే పద్ధతులు, ఫైర్ సేఫ్టీ పరికరాలను సరైన విధంగా ఉపయోగించే విధానం గురించి సిబ్బంది వద్ద ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలో ఉన్న వైద్యులు, సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, భద్రతా సిబ్బంది, ప్రజలు చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు మరియు అత్యవసర పరిస్థితుల్లో సమన్వయంతో స్పందించాల్సిన అవసరంపై అవగాహన మరింత పెరిగిందిని వైద్యాధికారి సందీప్ తెలిపారు.

# జనసేన సభ్యత్వ నమోదు పొడిగింపు..ఇంచార్జ్ వబ్బిన

శృంగవరపుకోట, మార్చి11, ప్రభాతవార్త

జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మార్చి17 వరకు పొడిగించారని ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ తెలిపారు. ఇంకా చాలా మంది పార్టీలో చేరేందుకు సంసిద్ధంగా ఉన్నారని అందుకు పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పొడిగించారని తెలిపారు. అధినేత పవన్ కళ్యాణ్ సూచనలు మేరకు నియోజకవర్గంలో మరింత మందిని పార్టీలో చేర్చుకునేందుకు కృషి చేస్తామని ఇంచార్జ్ వబ్బిన తెలిపారు.



# భారీ ఏర్పాట్లు

విజయనగరం, మార్చి11, ప్రభాతవార్త

సిరిమానోత్సవం సందర్భంగా ఆలయ అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. అలాగే భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అలాగే అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్.కోట సీఐ వీఎన్ మూర్తి ఆధ్వర్యంలో ఎస్ఐ చంద్రశేఖర్ పర్యవేక్షణ లో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. అక్రమ మద్యం అమ్మకాలు నిరోధించేందుకు ఎక్సైజ్ సీఐ సీహెచ్ రాజేష్ ఆధ్వర్యంలో సిబ్బందితో గట్టి నిఘా పెట్టారు. కొట్టాం పిహెచ్ సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. మొత్తం మీద అన్ని శాఖల సమన్వయంతో కోటమ్మ తల్లి అమ్మ వారి సిరిమానోత్సవం అత్యంత ఘనంగా జరిగింది.



# మామిడి పండ్లకి కవర్లు ఏర్పాటుతో మేలైన ప్రయోజనాలు



గరివిడి మార్చి, 11 ప్రభాత వార్త

మామిడి పంట కు సంబంధించి పండ్ల దశలో ఉన్న మామిడి పండ్లకు కవర్లు ఏర్పాటు తో అధిక ప్రయోజనాలు సమకూరుతాయని గరివిడి మండల ఉద్యానవన శాఖ అధికారి అనూష అన్నారు. మండలం లోని బొండపల్లి గ్రామంలో మామిడి తోటల్లో గల మామిడి చెట్లుకి పండే పండ్లకు కవర్లు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించారు. కవర్లు ఏర్పాటు వలన కలిగే లాభాలు ఆమె వివరించారు. తెగుళ్ల నివారణ , కీటకాలు నుండి రక్షణ ,వేడి నుండి రక్షణ,పండ్ల నాణ్యత పెరుగుదల వంటి ప్రయోజనాలు సమకూరుతాయని ఆమె పేర్కొన్నారు. ఒక హెక్టారుకి 15 వేలు కవర్లు వినియోగానికి 37 వేలు500 ఖర్చు అవుతుందని, 18 వేల 750 ఉద్యాన వన శాఖ రాయితీ లభిస్తుందన్నారు. కాగా కవర్లు కట్టేందుకు లేబర్ ఖర్చులు 12వేల500 ,ఉద్యానవన శాఖ రాయితీ 6250 కాగా 25వేల రూపాయలు ఒక హెక్టారుకి ప్రభుత్వం రాయితీ అందిస్తుందని ఆమె వివరించారు. మామిడి రైతులు కవర్లు వినియోగం ద్వారా అధిక లాభాలు పొందాలని అనూష కోరారు.

# బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర

పార్వతీపురం, మార్చ్11, ప్రభాతవార్త :



ప్రతీ గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. బుధవారం నియోజకవర్గం లోని సీతానగరం మండలం గాదెలవలస నుండి ఏగోటివలస వరకు తారు రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గ్రామాలకు రోడ్లు లేకుండా పోయాయని ఎన్డిఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని గ్రామాలకు తారు రోడ్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించడం తన లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యంగా గాదెలవలస గ్రామానికి ఎన్నో సేవలు చేయాల్సిన అవసరం తనకు ఉందని, గత ఎన్నికల్లో భారీ మెజారిటీ ఇచ్చి ప్రోత్సహించిన ప్రజల రుణం తీర్చుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఏప్రిల్ నాటికి ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులకు తీసుకొస్తానని అన్నారు. గాదెలవలస ప్రజలందరూ ఐక్యమత్యంతో ముందుకు సాగుతున్నారని భవిష్యత్తులో ఈ గ్రామానికి ఎన్నికలు అవసరం ఉండకపోవ చ్చునని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి గిరిజన గ్రామానికి రహదారి సౌకర్యం



కొమరాడ మార్చి 11 ప్రభాతవార్త

కురుపాం నియోజకవర్గంలో ప్రతి గిరిజన గ్రామా నికి రహదారి సౌకర్యం కల్పించాలన్నదే తమ లక్ష్యమని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జగదీశ్వరి అన్నారు బుధవారం మండల పార్టీ కన్వీనర్ ఉదయ శేఖర్ పాత్రుడు అధ్యక్షతన జరిగిన నయా బిటి రహదారి పనుల ప్రారంభోత్సవంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన గ్రామాల నుంచి డోలీ మోతలు ఉండరాదన్న కూటమి ప్రభుత్వ లక్ష్యాన్ని నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో అమలు జరిగేలా తనవంతు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా గిరి శిఖర గ్రామాలకు బీటీ రహదారుల నిర్మాణానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆమె అన్నారు. స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు పూర్తయినప్పటికీ నయా వంటి గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం లేకపోవడం చాలా బాధాకరం అన్నారు ఇటువంటి గ్రామాలకు బిటి రహదారులు నిర్మించడానికి తన వంతు కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎన్నికల సమయంలో ఈ గ్రామానికి వెళ్లిన తాను ఇచ్చిన వాగ్దానం మేరకు ఆ గ్రామానికి రహదారి నిర్మాణ పనులు ప్రారంభించడానికి రావడం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో కురుపాం ఏఎంసి వైస్ చైర్మన్ గౌరీ శంకర్రావు, తెదేపా నాయకులు పి వెంకట నాయుడు,డి. వెంకట్ నాయుడు, మధుసూదన రావు, తమ్మయ్య రాఘవేంద్రరావు భాను, గంగాధర్, త్రినాథ్,బత్తిలి శ్రీనివాసరావు, వసంత,కోటేశ్వరరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్లకు ఎల్.పి.జి సిలిండర్ల సరఫరా జరగాలి

## జె.సి. సి.యశ్వంత్ కుమార్ రెడ్డి

పార్వతీపురం, మార్చి11, ప్రభాతవార్త



జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, నివాస పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాలకు ఎల్.పి.జి సిలిండర్ల సరఫరాలో జాప్యం జరగకుండా చూడాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ఆదేశించారు. బుధవారం తన కార్యాలయంలో జిల్లా సరఫరా అధికారి, బి.సి., ఎస్.సి., ఎస్.టి. సంక్షేమ శాఖల ఉప సంచాలకులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు భోజన సౌకర్యం కల్పించడంలో గ్యాస్ కొరత రాకూడదని, క్షేత్రస్థాయిలో సరఫరా స్థితిగతులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతిరోజు అవసరమయ్యే సిలిండర్ల సంఖ్య మరియు ప్రస్తుత సరఫరా స్థితిగతుల వివరాలను ప్రభుత్వం నిర్దేశించిన ప్రొఫార్మా ప్రకారం ఏరోజుకారోజు కార్యాలయానికి నివేదించాలని అన్నారు. గ్యాస్ సరఫరాను పర్యవేక్షించడానికి మరియు ఏవైనా సమస్యలు ఎదురైతే తక్షణమే పరిష్కరించడానికి సివిల్ సప్లైస్ శాఖ నుండి ఒక నోడల్ అధికారిని నియమించడం జరిగిందని వివరించారు. సంక్షేమ హాస్టళ్ల వార్డెన్లు మరియు విద్యా సంస్థల నిర్వాహకులు ఎప్పటికప్పుడు నోడల్ అధికారితో సమన్వయం చేసుకొని, గ్యాస్ లోటు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా సరఫరా అధికారి, వివిధ శాఖల ఉప సంచాలకులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మా బిడ్డను మాకు అప్పగించండి.. అదృశ్య బాలిక తల్లిదండ్రుల ఆవేదన...



చీపురుపల్లి మార్చి 11 ప్రభాతవార్త

తమ ఇంటి నుండి తప్పిపోయిన తమ కుమార్తె పిసిని భువనేశ్వరుని తమక అప్పగించి న్యాయం చేయాలని బాలిక తల్లిదండ్రులు బాలాజీ సత్యవతి బుధవారం నాడు చీపురుపల్లి పాత్రికేయులు వద్ద మొరపెట్టుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించి తల్లిదండ్రులు అందించిన వివరాలు ప్రకారం పిసిని భువనేశ్వరి 16 గొల్లల ములగాం గ్రామానికి చెందిన బాలిక గొట్లం గాయత్రి కాలేజీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపిసి చదువు తుంది. అనారోగ్య కారణంగా నాలుగు నెలల క్రితం ఇంటికి తీసుకువచ్చి ఇంటి వద్ద నుండి విజయనగరం ఆసుపత్రికి ట్రీట్మెంట్ కోసం తిప్పుతున్నమని తల్లిదండ్రులు వివరించారు. ఫిబ్రవరి నెల 17న ఉదయం 10:30 గంటల సమయంలో ఇంటి వద్ద లెటర్ పెట్టి అమ్మాయి కనిపించకుండా పోయిందని తల్లిదండ్రు వివరించారు. తెలిసిన బంధువుల ఇళ్లల్లో వెతికిన తర్వాత ఫిబ్రవరి 19న చీపురుపల్లి పోలీసులకు ఫిర్యాదు ఇచ్చామని వారు తెలిపారు. గొల్లలములగాం గ్రామానికి చెందిన మహిళ మైలపల్లి అమ్మాజీ రావు అనే వ్యక్తి తమ కుటుంబ సభ్యులతో సన్నిహితంగా ఉంటూ తానే అమ్మాయిని కారులో తీసుకువెళ్లి వేరే వ్యక్తికి అప్ప జెప్పినట్లు బాలిక తల్లిదండ్రులు వివరించారు. తమ కూతురు కనిపించకుండా పోయిన తరువాత పోలీసులకు ఫిర్యాదు చేయడంతో తమ కుమార్తె సెల్కు 14 మెసేజ్లు, 54 కాల్స్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారని అయిన ప్పటికీ అనుమానితుని పైన మీద పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని వారు ఆరోపించారు. అమ్మాజీ రావు అనే వ్యక్తి కారుతో అమ్మాయిని తరలించి వేరే వ్యక్తికి అప్పజెప్పడంతో పాటు వేరొక అకౌంట్ నుంచి మూడు వేల రూపాయలు ఫోన్ పే కూడా చేశారని, అమ్మాయిని తీసుకువెళ్లి ఎక్కడ అమ్మేసి ఉంటారని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఫిర్యాదు చేసిన రోజు నుండి గ్రామానికి చెందిన కొంతమంది యువకులను తీసుకువెళ్లి విచారణ పేరుతో హడావిడి చేస్తున్నారు తప్ప తమ కుమార్తె పూర్తి సమాచారాన్ని పోలీసులు కనుకోవడం లేదని వారు అన్నారు. అనుమానిత వ్యక్తి అమ్మాజీరావును గట్టిగా నిలదీస్తే తమ కుమార్తె సమాచారం తెలుస్తుందని సదరు అమ్మాజీ రావు ఇటువంటి అక్రమాలు ఎన్నో చేస్తున్నారని వారు కుమార్తె పరిస్థితి పట్ల కన్నీటి పర్యంతమయ్యారు. ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధికారులు తమ కుమార్తె అదృశ్యం పైన దృష్టి సారించి తమ కుమార్తెను అప్పగించాలని వారు వాపోయారు.... వివరణ... ఈ సంఘటనకు సంబంధించి చీపురుపల్లి ఎస్సై ఎల్ దామోదర వివరణ కోరగా ఫిర్యాదు చేసిన నాటినుండి అమ్మాజీ రావు తో పాటు గ్రామానికి చెందిన పలువురిని ప్రశ్నిస్తున్నామని త్వరలోనే కేసును ఛేదించి పట్టుకుంటామని వివరణ ఇచ్చారు..

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

# ఘనంగా కోటమ్మ తల్లి సిరిమానోత్సవం

## భారీగా తరలివచ్చిన భక్తులు..పక్కాగా ఏర్పాట్లు..

శృంగవరపుకోట,మార్చి11,ప్రభాతవార్త

మండలంలోని కొట్టాం గ్రామంలో వెలసిన ఉత్తరాంధ్ర ఇలవేల్పు కోర్కెలు తీరుస్తున్న కల్పవల్లి కోటమ్మ తల్లి అమ్మవారి సిరిమానోత్సవం బుధవారం అత్యంత ఘనంగా జరిగింది.సోమవారం తొలేళ్ళ ఉత్సవంతో ప్రారంబైన జాతర ఉత్సవం బుధవారం సిరిమానోత్సవంతో ఘనంగా ముగిసింది.ఇక సిరిమానోత్సవం సాయంత్రం 4.30గంటలకు ఉత్సాహంగా ప్రారంభమైంది.ముందుగా గ్రామంలో ఉన్న సతకం పట్టు నుంచి సిరిమాను ప్రారంభమైంది.అంతకు ముందు సిరిమాను అధిరోహితుడు పూజారి రంధి నాగభూషణంను తన ఇంటి నుంచి భారీ ఊరేగింపుతో సిరిమాను వద్దకు తీసుకొచ్చారు.నాగభూషణం సిరిమాను అధిరోహించిన అనంతరం సిరిమానోత్సవం ప్రారంభించారు.ఇక సిరిమాను ముందు అంజలి రథం కదిలింది.స్థానిక జాలారి కులస్తులు పేలాలు విసురుతూ సిరిమాను చుట్టూ తిరిగారు.సతకం పట్టు నుంచి గ్రామం చివరనున్న చిన్నమ్మ గుడి వరకు సిరిమాను తిరిగింది.సిరిమానోత్సవం కార్యక్రమానికి విచ్చేసిన భక్తులు పూలు పళ్లు కుంకుమలు విసురుతూ మొక్కులు తీర్చుకున్నారు.సిరిమానోత్సవ కార్యక్రమానికి విజయనగరం,విశాఖ, శ్రీకాకుళం జిల్లాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు వచ్చినట్లు సమాచారం.

# చెట్టుకు ఢీకొన్న కారు... ఒకరు మృతి

కురుపాం, మార్చి11ప్రభతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలం ఆమిటీ సమీపంలో రోడ్డు ప్రమాదంలో ఒక్కరు మృతి చెందగా, ఇద్దరికి తీవ్రగాయాలు తగిలాయి. బుధవారం పార్వతీపురం నుండి గుమ్మ లక్ష్మీపురం మీదుగా ఒరిస్సా వెళుతున్న కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. కారులో ప్రయాణం చేస్తున్న విజయనగరానికి చెందిన బట్టల వ్యాపారి అనీల్ జైన్ మృతి చెందగా భార్య జ్యోతి జైన్ తో పాటుగా డ్రైవర్ పరిస్థితి విషమం గా ఉంది.క్షతగాత్రులను పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. గుమ్మలక్ష్మీపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆస్తి తగాదాలతో యువకుడు ఉరి వేసుకొని మృతి : టౌన్ ఎస్.ఐ



సాలూరు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

సాలూరు పట్టణానికి చెందిన ఒక యువకుడు కుటుంబ గొడవల కారణంగా ఉరి వేసుకొని మృతి చెందిన ఘటన చోటుచేసు కుంది. బుధవారం టౌన్ ఎస్ఐ అనిల్ కుమార్ తెలియజేసిన వివరాలు ప్రకారం స్థానిక గొల్లవీధిలో కుటుంబంతో నివాసం ఉంటున్న పెద్దపల్లి చంద్రశేఖర్ (22) ఉదయం మామిడిపల్లి బస్టాండ్ జంక్షన్ వద్ద వాళ్ల నానమ్మ ఇంటికి వెళ్లగా అక్కడ ఆస్తి కోసం గొడవ జరిగిందని తెలిపారు.ఈ నేపథ్యంలో ఇంటి నుండి వాళ్లను బయటికి పంపివేసి సుమారు 10 గంటల సమయంలో చంద్రశేఖర్ అదే ఇంటిలో ఫ్యానుకు బెడ్ షీట్ కట్టి ఉరివేసుకొన్నాడని ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ.విలేకరులకు తెలియజేశారు.

# క్రీడా పోటీల్లో మిమ్స్ విద్యార్థుల ప్రతిభ




నెల్లిమర్ల, మార్చి 11, ప్రభాతవార్త

డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో కాకినాడ రంగరాయ వైద్య కళాశాల మైదానంలో నిర్వహించిన అంతర్ వైద్య కళాశాలల క్రీడా పోటీల్లో మిమ్స్ కాలేజ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. మిమ్స్ కాలేజ్‌కు చెందిన ఫైనల్ ఇయర్ ఎంబిబిఎస్ విద్యార్థిని పల్లా ప్రమీలా 100 మీటర్ల, 200 మీటర్ల పరుగులో మొదటి స్థానం, లాంగ్ జంప్‌లో రెండో స్థానం సాధించి డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఉత్తమ అథ్లెట్‌గా నిలిచింది.అలాగే ఫైనల్ ఇయర్ ఎంబిబిఎస్ విద్యార్థి ఆద్యాస సమంత్‌రాయ్ డిస్కస్ త్రోలో మొదటి స్థానం, జావెలిన్ త్రోలో రెండో స్థానం సాధించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మిమ్స్ చైర్మన్ అల్లూరి సత్యనారాయణ రాజు, మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్. ప్రవీణ్ వర్మ, లైఫ్ ట్రస్టీ రామకృష్ణ రాజు నామినేట్ ట్రస్ట్ వర్మ కాలేజ్ డీన్ డా.లక్ష్మీ కుమార్, డైరెక్టర్ డాక్టర్. వేణుగోపాల్ రావు మెడికల్ డైరెక్టర్ రఘురామ్ మెడికల్ సూపరింటెండెంట్ డా.నాయక్ వైస్ ప్రిన్సిపల్ డా.నీలిమ డా.ప్రభాకర్ వర్మ విద్యార్థులను అభినందించారు. వీరికి తరపున ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ కళా వెంకట్రావును ప్రశంసించారు.

# ఎం.వీ.జీ.ఆర్ కళాశాలలో నేడు, రేపు ఆద్రిత 2026

విజయనగరం, మార్చి 11, ప్రభాతవార్త

ఆద్రిత 2026 పేరుతో జాతీయ స్థాయి సాంకేతిక-సాంస్కృతిక క్రీడా ఉత్సవాన్ని ఈ నెల 12,13 తేదీల్లో ఎం. వి. జి. ఆర్ ఇంజనీరింగ్ కళాశాల నిర్వహిస్తోంది.ఈ జాతీయ స్థాయి ఉత్సవంలో, 30కి పైగా సాంకేతిక, సాంస్కృతిక, క్రీడా పోటీలు జరగనున్నాయి. ఈ ఉత్సవంలో పాల్గొనడానికి వారి ప్రతిభను ప్రదర్శించడానికి వివిధ కళాశాలల నుండి సుమారు 4500 మంది విద్యార్థులు పాల్గొననున్నారు. హ్యాకథాన్, కోడ్ అన్వేషణ, రోబో రేస్, డ్రోన్ ఛాలెంజ్ వంటి సాంకేతిక పోటీలు; వాలీబాల్, బాస్కెట్‌బాల్, త్రోబాల్; నృత్యం, పాటలు, లఘు చిత్రాల పోటీలు, ఫ్యాషన్ షో ప్రధాన పోటీ ఆకర్షణలుగా ఉండబోతున్నాయి. ప్రధాన పోటీ - హ్యాకథాన్ కోసం, 1.5 లక్షల వరకు నగదు బహుమతిని ప్రకటించారు. అలాగే ఈ ఉత్సవంలో 30 కి పైగా పోటీలకు మొత్తం 6 లక్షల వరకు నగదు బహుమతులను ప్రకటించారు.ప్రధానంగా, ఎం.వీ.జీ.ఆర్ విద్యార్థులు బ్లాక్ చైన్ టెక్నాలజీని ఉపయోగించి డిజిటల్ ఆద్రిత నాణేలను అభివృద్ధి చేశారు. ఆద్రితలో పాల్గొని పోటీల్లో నమోదు చేసుకున్న వారికి డిజిటల్ ఆద్రిత నాణేలను ఇచ్చి, ఆ నాణేలను రీడీమ్ చేయడం ద్వారా ఉత్తేజకరమైన మర్చండైజ్ బహుమతులను గెలుచు కునే అవకాశాన్ని కల్పించారు. ఈ సాంకేతికత, డిజిటల్ నాణేలను భారతదేశంలోని కళాశాల ఉత్సవానికి ఎప్పుడూ ఉపయోగించలేదని నిర్వాహకులు తెలిపారు. మొదటిసారిగా ఎం.వీ.జీ.ఆర్ విద్యార్థులు ప్రవేశపెట్టి అభివృద్ధి చేశారు.మార్చి 12న ఉదయం 10 గంటలకు జరిగే ప్రారంభోత్సవానికి విజయనగరంలోని జె.ఎన్.టి.యు-జి.వి వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.వి సుబ్బారావు ముఖ్య అతిథిగా, మాన్సాస్ కరస్పాండెంట్ ప్రొఫెసర్ ఎమెరిటస్ కె.వి.ఎల్ రాజు గౌరవ అతిథిగా హాజరు కానున్నారు .

# బాడంగి ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే బేబీనాయన, బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు

రామభద్రపురం, మార్చి 11 ప్రభాతవార్త



రామభద్రపురం పెట్రోల్ బంకు వద్ద ఈరోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తూ గాయపడిన వారిని బాడంగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె. రంగారావు (బేబీ నాయన) బుడా చైర్మన్ మరియు మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు క్షతగాత్రులను పరామర్శించడం జరిగింది.. గాయపడినవారికి ధైర్యం చెప్పి, వారికి అందుతున్న వైద్య సేవలను పరిశీలిం చారు. వైద్యులతో మాట్లాడి, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## మాజీ సైనికులకు ఇళ్ల స్థలాలు కోసం కృషి

ఇచ్ఛాపురం మార్చి 11 ప్రభాత వార్త



మాజీ సైనికులకు ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ కొండ శంకర్ రెడ్డి అన్నారు. ఆయన కు పదవి లభించడం పట్ల మాజీ సైనికుద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. రత్తకన్న పాతలేశ్వర ఆలయం వద్ద పెండింగ్ లో ఇళ్ల స్థలాలు సమస్య ఆయన దృష్టి కి తీసుకుని రాగ కేంద్ర మంత్రి, రామ్మోహన్ నాయుడు ఎమ్మెల్యే అశోక్‌ల దృష్టికి తీసుకుని వెళ్ళి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ నారాయణ దక్కత విశ్వనాధ్ రెడ్డి ఈశ్వరి ఎల్ రాజులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 14న స్వేచ్ఛ వతి విగ్రహ ప్రతిష్ఠవార్షికోత్సవం

ఇచ్ఛాపురం మార్చి 11 ప్రభాతవార్త



గ్రామ దేవత స్వేచ్ఛ వతి అమ్మవారి ఆలయం లో కృష్ణ శిలా విగ్రహ ప్రతిష్ఠ ఏడవ వార్షికోత్సవం శనివారం 14 న నిర్వహిస్తున్నట్లు కమిటీ తెలిపింది. వేకువజాము నుండి జరిగే విశేష కార్యక్రమలు, అభిషేకాలు సింధూర మర్దన మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ, సాయంత్రం హారతులు ఉంటాయని తెలిపారు.

## ఎస్ఐఆర్‌కి సిద్ధంగా ఉండాలి

ఇచ్ఛాపురం మార్చి 11 ప్రభాతవార్త



త్వరలో రాష్ట్రంలో చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్ ) కి బిఎల్ వోలు అందరూ సిద్ధంగా ఉండాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నియోజకవర్గ ఎన్నికల అధికారి బెహరా పద్మావతి అన్నారు. బుధవారం రోటరీ హాల్‌లో జరిగిన సమావేశంలో అందరూ బూత్ లెవెల్ అధికారుల కు ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చారు, అందరు బి ఎల్ వో లు రానున్న 2-3 రోజులలో ఎస్ ఐ ఆర్ కింద 2002 నందు ఉన్న ఓటర్ల కు నేడు ఉన్న ఓటర్లను మ్యాపింగ్ చేయాలని అన్నారు.ఇప్పుడు ఓటు ఉండి, 2002 నందు వారి కుటుంబ సభ్యులు కు మ్యాపింగ్ చేయాలని అన్నారు.ఇప్పటి వరకు ఇచ్ఛాపురం నియోజకవర్గంలో కేవలం మ్యాపింగ్ 42 శాతం మాత్రమే అయిందని, తొందరగా కనీసం ప్రతి బి ఎల్ వో 75 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. కవిటి, సోంపేట మండలాల బి ఎల్ వో లు చాలా వెనుకబడి ఉన్నారని, ఎన్నిక విదులలో అలసత్వం ఉన్నయెడల శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లు వెంకటరావు, రమేష్, అప్పలస్వామి, కృష్ణమూర్తి డి టి లు సదశివుని గురుప్రసాద్ బలివాడ శ్రీవారి బాబు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేసిన ఏబీవీపీ సంఘ సభ్యులు

పాతపట్నం, మార్చి 11 ప్రభాతవార్త



పదో తరగతి విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలు రాసి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాతపట్నం ఏబీవీపీ బాగ్ కన్వీనర్ చింత అరవింద్ ఆకాంక్షించారు. బుధవారం పాతపట్నం మండలం తెంబూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఏబీవీపీ సభ్యులు సందర్శించారు. మార్చి 16వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షల దృష్ట్యా సుమారు 70 మంది విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన అట్టలు, పెన్నులు, స్కేళ్లు వంటి సామాగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చదువుల విశ్వనాథం మరియు పాఠశాల విద్యా కమిటీ వైస్ చైర్మన్ సందపు సుదర్శనరావు ఆధ్వర్యంలో అందజేశారు. పరీక్షల సమయంలో అనుసరించాల్సిన మెళుకువలు, సమయపాలనపై విద్యార్థులకు కన్వీనర్ అరవింద్ అవగాహన కల్పించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి 100 శాతం ఫలితాలు సాధించి, పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ప్రధానోపాధ్యాయులు చదువుల విశ్వనాథం కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రబీ 'ఈ-పంట' జాబితాలపై సామాజిక తనిఖీ

### మండల వ్యవసాయ అధికారి కె సింహాచలం

పాతపట్నం, మార్చి 11 ప్రభాతవార్త



మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో రబీ సీజన్‌కు సంబంధించి నమోదైన 'ఈ-పంట' (ఈ క్రాప్) జాబితాల సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కె సింహాచలం తెలిపారు. బుధవారం పాతపట్నం రైతు సేవా కేంద్రంలో జరిగిన సామాజిక తనిఖీ మరియు గ్రామ సభలో ఆయన స్వయంగా పాల్గొన్నారు. రబీలో రైతులు సాగు చేసిన పంటల వివరాలను సామాజిక తనిఖీ కోసం ఆయా రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శనకు ఉంచారని, రైతులు తమ పంట వివరాలను, విస్తీర్ణాన్ని సరిచూసుకోవాలని కోరారు. ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే వెంటనే గుర్తించి రెండు రోజుల్లోగా సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులకు సమాచారం అందించి సవరణలు చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. సవరణలు ఉంటే నిర్ణీత సమయంలోగా పూర్తి చేసుకుంటేనే ప్రభుత్వ పథకాలు, బీమా వంటి ప్రయోజనాలు పొందేందుకు అవకాశం ఉంటుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు చాందిని, రైతులు గోకవరం చంద్రశేఖర్, రామారావు మరియు ఇతర సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రెండో రోజు సూర్య భగవానుడుకి " ఘనంగా ధాన్యది వాసం"

సంతబొమ్మాళి,మార్చి 11,ప్రభాత వార్త



శ్రీ సూర్యనారాయణ స్వామి ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం లో భాగంగా రెండో రోజు బుధవారం వేదపండితులు చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా ధాన్యదివాసంనిర్వహించారు. అనంతరం సూర్యనమస్కారములు, మహిళలు తో కుంకుమ పూజలు, వేదపారాయణం, త్రిచ, అరుణ, సౌర, పారాయణ, మహన్యాసం కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో జరిపించారు. సాయంత్రం ఋత్వి కులు హోమములు, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, అష్టదిక్పాలి, సకల దేవతా మంత్రాహవనం తదితర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ జాతర సంద ర్భంగా శ్రీకాకుళం వారితో నిర్వహించిన కోయి డాన్స్ ప్రదర్శన బాగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా రాత్రి వేళ సంస్కృతి క కార్యక్రమాలు నిర్వహించారు.మూడో రోజు గురువారం శ్రీ సూర్యనారాయణ స్వామి ప్రతిష్ట కార్యక్రమం వేద పండితులు ఘనంగా నిర్వహించనున్నారు.



## విద్యార్థులకు అవగాహన కల్పించిన శక్తి టీం

వీరఘట్టం మార్చి 11 ప్రభాతవార్త



మండలంలోని బిటివాడ గ్రామం లోని జిల్లా పరిషత్ హై స్కూల్లో బుధవారం పాలకొండ శక్తి టీమ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, ట్విట్టర్, ఫేస్బుక్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను సురక్షితంగా ఎలా ఉపయోగించాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే సైబర్ నేరాలు, ఫేక్ అకౌంట్లు, ఆన్‌లైన్ మోసాలు గురించి అవగాహన కల్పించి, వ్యక్తిగత సమాచారాన్ని రక్షించుకోవడం ఎంత ముఖ్యమో విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు సోషల్ మీడియాను బాధ్యతతో ఉపయోగించాలి అని సూచించారు. ఆన్‌లైన్‌లో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో ఇంటర్నెట్‌ను సురక్షితంగా మరియు బాధ్యతగా ఎలా ఉపయోగించాలో వారికి అవగాహన కల్పించారు . పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రత్నాకర రావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు మహిళ ఏఎస్ఐ ఝాన్సీ భాయ్, మహిళ హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ ప్రకృతాంబ కానిస్టేబుల్స్ రాము, గణపతి మహిళా కానిస్టేబుల్ శోభారాణి, సచివాలయం పోలీస్ మీనాక్షి, పాఠశాల ఉపాధ్యాయులు,పాల్గొన్నారు

## అటవీ ఉత్పత్తుల అమ్మకాల్లో జిసిసి రివర్స్ టెండరింగ్

### దళారులు వద్ద కొనుగోలు చేసి దళారులకే అమ్మకాలు -మద్దతు ధర లేక గగోలు పెడుతున్న ఆదివాసీలు

సీతంపేట మార్చి11 ప్రభాతవార్త



అటవీ ఉత్పత్తుల కొనుగోలులో జిసిసి రివర్స్ టెండరింగ్ పాల్పడ్డారు. దళారుల వద్ద కొనుగోలు చేసిన అటవీ ఉత్పత్తులను దళారులకే తిరిగి అమ్మడానికి అడ్వాన్స్ టెండర్ పేరుతో అటవీ ఉత్పత్తులను దళారులకు అమ్మకాలు చేపట్టారు. దీంతో అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లేక ఆదివాసీలు ఆందోళన చెందుతున్నారు. వాస్తవానికి గిరిజనులు సాగు చేస్తున్న అటవీ ఉత్పత్తులను మద్దతు ధరకు జిసిసి కొనుగోలు చేసి దళారి వ్యవస్థను అరికట్టాలని ఉద్దేశంతో జిసిసి ఏర్పాటు చేశారు. అయితే దీనికి విరుద్ధంగా అధికారులు దళారుల వద్ద కొనుగోలు చేసిన అటవీ ఉత్పత్తులను తిరిగి దళారులకే అమ్మకాలు చేపట్టడం పట్ల ఆదివాసీలు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల జిసిసి కొనుగోలు చేసిన కొండ చీపుర్లు కుంకుడుకాయలు పసుపుకొమ్ములు నల్లజీడిపిక్కలు అడ్వాన్స్ టెండర్ నిర్వహించారు. ఈ అడ్వాన్స్ టెండర్లు ఈ ప్రాంతంలో కొనుగోలు చేయకుండా ఎక్కడో కొనుగోలు చేసిన అటవీ ఉత్పత్తులను ఇక్కడ అడ్వాన్స్టెండర్ అమ్మకాలు చేపట్టడం పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కనీసం అటవీ ఉత్పత్తుల కొనుగోలు సంబంధించి సొసైటీ సభ్యులకు తెలియకుండా అడ్వాన్సుండరింగ్ నిర్వహించడం సభ్యులు అసంతృప్తి చెందుతున్నారు. వీటిపై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించి అడ్వాన్స్టెండర్ పేరుతో జిసిసి అమ్మకాలు చేపట్టిన అటవీ ఉత్పత్తులపై ప్రత్యేక దర్యాప్తు నిర్వహించాలని గిరిజన రైతులు కోరుతున్నారు.

## జనసేన సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలవాలి

### పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

సీతంపేట మార్చి11 ప్రభాత వార్త



జనసేన సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలవాలిని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ స్పష్టం చేశారు. బుధవారం సీతంపేట జనసేన పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఏకైక జనసేన ఎమ్మెల్యే పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ నియోజకవర్గంలో సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి సారించారు. పాలకొండ నియోజకవర్గవ్యాప్తంగా ప్రత్యేకంగా ద్వితీయ స్థాయి నాయకత్వానికి దిశనిర్దేశం చేస్తున్నారు. ఈ క్రమంలో మండల స్థాయి నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు. సాధారణ కార్యకర్తను సైతం రాజకీయ నాయకుడిని చెయ్యడంలో జనసేన దేశంలోనే ముందు ఉండే పార్టీ అని, ఇక్కడ ఉద్యమిగా సభ్యత్వం నమోదు చేసుకున్న ప్రతీకార్యకర్త భవిష్యత్తులో నాయకులుగా ఎదిగే అవకాశం జనసేన కల్పిస్తుందని ఆయన అన్నారు. అంతేకాక 5లక్షల వరకు ప్రతి కార్యకర్తకు భీమా సౌకర్యం కూడా ఉంటుందని, కార్యకర్తలను కాపాడుకోవడంలో జనసేన ముందుంటుందని తెలిపారు. ప్రజల్లోకి పార్టీ సిద్ధాంతాలను తీసుకువెళ్లి జనసేన సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో పాలకొండ నియోజకవర్గాన్ని నిలబెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిమరక పవన్. బిడ్డక సంధ్యారాణి. మండంగి విశ్వనాథం. హిమరక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ మాస్టర్స్ బ్యాట్మెంటన్ ఛాంపియన్ షిప్ పోటీలకు నాగేశ్వర బెనర్జీ

కవిటి మార్చి 11 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాస్టర్స్ బ్యాట్మెంటన్ ఛాంపియన్ పోటీలలో పాల్గొనేందుకు కవిటి గ్రామానికి చెందిన నాగేశ్వర బెనర్జీ ఎంపికయ్యారు. శ్రీకాకుళంలో జరిగిన జిల్లా స్థాయి మాస్టర్స్ బ్యాట్మెంటన్ ఛాంపియన్షిప్ సింగిల్స్ విభాగంలో కవిటి ఉషోదయ యువజన సంఘానికి చెందిన నాగేశ్వర బెనర్జీ ప్రథమ స్థానం కైవసం చేసుకున్నాడు. ఈనెల 14, 15 తేదీల్లో అంబేద్కర్ కోనసీమ జిల్లాలలో జరిగే రాష్ట్రస్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొన్నట్లు యువ న్యాయవాది జిల్లాస్థాయి సెటిల్ బ్యాట్మెంటన్ ఉపాధ్యక్షులు తమరాల జయరాం ఒక ప్రకటనలో తెలిపారు. నాగేశ్వర బెనర్జీ మండలంలో ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. 45 ఏళ్లు వయసు పడిన బెనర్జీ నిత్యం క్రీడల పట్ల ముఖ్యంగా బ్యాట్మెంటన్ పట్ల ఆసక్తి కనబరుస్తూ ఎన్నో ఉత్తమ విజయాలు సాధించి ఉన్నాడు అందులో భాగంగా జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకుని త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడం పట్ల కవిటి గ్రామానికి చెందిన పెద్దలు లోళ్ళ రాజేష్, బెందాళం రమేష్,సర్పంచ్ పూడి లక్ష్మణరావు మాజీ సర్పంచి ఆరంగి మధు ఉషోదయ సంఘం అధ్యక్షులు అరంగి కృష్ణారావు ఉపాధ్యక్షులు బెందాళం చక్రి కార్యదర్శి పొల్లాయి రుద్రయ్య తోపాటు పలువురు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు బెనర్జీకి అభినందనలు తెలిపారు వీరంతా మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉషోదయ యువజన సంఘానికి కవిటి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరారు.

## చలివేంద్రంతో దాహార్తిని తీర్చుకోండి :సర్పంచ్ పూడి లక్ష్మణరావు

కవిటి మార్చి 11 ప్రభాతవార్త




చలివేంద్రంతో ప్రజలు దాహార్తిని తీర్చుకోవాలంటూ సర్పంచ్ పూడి లక్ష్మణరావు తో పాటు మాజీ జడ్పిటిసి బెందాళం రమేష్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతిచోట పంచాయతీ పరిధిలో చలివేంద్రం ఏర్పాటు చేయాలంటూ ఆదేశాలు మేరకు బుధవారం నాడు కవిటి బస్టాండ్ నందు ఎంపీడీవో యల్ త్రినాథ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నేత బెందాళం సురేష్ ఏవో శ్రీనివాసరెడ్డి డిప్యూటీఎండిఓ వరప్రసాద్, ఏవో ముక్కు రవి తోపాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జలుమూరు కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తులు

జలుమూరు, మార్చి 11 ప్రభాతవార్త



కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయములో 2026 -27 విద్యా సంవత్సరమునకు 6వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం కొరకు, మిగిలిన తరగతులలో మిగులు సీట్లు భర్తీ కొరకు దరఖాస్తులు పెట్టుకోవాలని ప్రిన్సిపాల్ ఏ యశోద పేర్కొన్నారు. తేదీ మార్చి 12 నుండి ఏప్రిల్ 1-2026 వరకు వెబ్సైట్లో తమ దరఖాస్తులను చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులను మీసేవ కేంద్రాల ద్వారా, ప్రభుత్వ సచివాలయాలు ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చినని అన్నారు. ఆన్లైన్ దరఖాస్తు చేసుకొనుటకు ఆధార కార్డు, ప్రస్తుత పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, తల్లిదండ్రుల యొక్క ఆధార్ కార్డు తీసుకొని వెళ్లాలని అన్నారు. ముఖ్యముగా బడి మానివేసిన బడి వయసు ఆడపిల్లలు, అనాధ పిల్లలు, తల్లి/ తండ్రి కోల్పోయిన ఆడపిల్లలు సంబంధిత ధ్రువీకరణ పత్రాలను ఖచ్చితముగా జతపరచ వలిననీ తెలిపారు. ఎంపికైన వారి జాబితా ఏప్రిల్ 13-2026 పాఠశాలలో ప్రవేశము ఆడపిల్లలకు జరుగుతుందన్నారు. అనుభవిజ్ఞులైన ఉపాధ్యాయుల చే విద్యాబోధన, క్రమశిక్షణకు మారుపేరు కేజీబీవీ ముందంజలో కలదని విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. 6 నుండి 12 తరగతుల వరకు ఆంగ్ల మాధ్యమం లో విద్యా బోధన బోధించబడునని ప్రిన్సిపాల్ ఏ యశోద తెలిపారు.

## మధుర క్షణాలు మరువలేనివి- పదివ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

కంచిలి,మార్చి 11 ప్రభాతవార్త



మండలం మకరాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల గడిపిన మధుర క్షణాలు మరువలేనివని పేర్కొన్నారు. వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతాడ అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా, ఉల్లాసంగా సాగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తాము పుట్టే గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. జీవితంలో క్రమశిక్షణ, పట్టుదల ఉంటేనే ఉన్నత స్థానాలు సాధించవచ్చని తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సర్పంచ్ తమరాల శోభన్ బాబు, మాజీ ఎంపీటీసీ ప్రతినిధి టీవీ రమణ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభలోని వారిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. పదో తరగతి విద్యార్థులు పాఠశాలలో గడిపిన మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్న గ్రామ పెద్దలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సైనికులు వజ్జ కృష్ణారావు,తమరాల కృష్ణారావు, బెందాళం రమణ స్వామి,బెందాళంబోగేశ్వరరావు, తమరాల బాబూరావు,వజ్జ త్యాగరాజు, గొంద్యాల వెంకటరమణ, బిరకట రమేష్,ముద్దపు ధర్మారావు, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బాలక హరిబాబు, తదితర గ్రామ పెద్దలు,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## భర్తపై బార్య దాడి

కోటబొమ్మాలి, మార్చి11( ప్రభాతవార్త)



మండలం మంచాలపేట గ్రామానికి చెందిన మంచాల వెంకటరమణపై భార్య మంచాల సునీత, తన సోదరుడు జలుమూరు మండలం పర్లంమాకివలస గ్రామానికి చెందిన గొల్లంగి జగదీష్‌లు నాపై దాడిచేసి తీవ్రంగా గాయపర్చారని వెంకటరమణ బుధవారం స్థానిక విలేకర్లుకు తెలిపారు. అయితే గ్రామంలో తన నివాసానికి సమీపంలో ఉన్న నన్ను మేడపైకి నా భార్య, తన సోదరుడు పిలిచి మేడపైన గృహంలో తలుపులు బంధించి గాయపరిచారని, తీవ్రంగా గాయపడిన నన్ను మా కుటుంబీకులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారని ఆయన తెలిపారు. వారి ఇరువురుతో ప్రాణహానీ ఉందని ఆయన అన్నారు. ఈ మేరకు మా కుటుంబసభ్యులు పోలీసులకు పిర్యాదు చేయటం జరిగిందన్నారు.

## ఘనంగా అభయాంజేయస్వామి ప్రతిష్ట మీహాత్సవం

కోటబొమ్మాలి, మార్చి11( ప్రభాతవార్త)



మండలంలోని నీలంపేట పంచాయతీ పరిధి గుంట జగన్నాధపురం గ్రామంలో ఈ నెల 12 నుంచి 14న శ్రీ అభయాంజ నేయస్వామి ప్రతిష్ట మీహాత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామస్థలు తెలిపారు. అలాగే ఈ మూడు రోజులు రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నామని, ఈనెల 12 గురువారం నుంచి ప్రతయక పూజలు స్వామి వారి ఊరేగింపు జరగనున్నాయని, శనివారం మధ్యాహ్నం 12 గంటలనుంచి నారాయణసేవ (అన్నదానం) జరగనున్నాయని భక్తులంతా స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని గ్రామస్థులు కోరారు.

## బాధిత కుటుంబాలను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వం ధ్యేయం

### ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన...

ఆముదాలవలస, మార్చి11,(ప్రభాతవార్త)



బాధితులను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వం యొక్క ధ్యేయమని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో పిడుగు పడి మరణించిన కుటుంబాలకు ఎక్స్రేషియా చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 2022-23 మధ్య కాలములో పిడుగు పడి ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి నాలుగు లక్షల రూపాయలు పరిహారాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. గత వైకాపా హయాంలో బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. మరల కూటమి ప్రభుత్వం హయాంలో బాధితుల తరుపున సంబంధిత అధికారులతో మాట్లాడి మరల బాధితులకు ఎక్స్ గ్రేషియా కింద రూ.4 రూపాయల చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు. బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం ఎల్లవేళల ఉంటుందని అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి టిడిపి ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే సాధ్యమన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ అయ్యావని తెలిపారు. లబ్ధిదారులు కుటుంబాలు ఎమ్మెల్యే రవికుమార్ కు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాళింగా కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, బోనెల అప్పారావు, పీవీకే రాజు, కూన ఆంజనేయులు, ఆయా బాధిత కుటుంబాలు.

## సమస్యలు పరిష్కరించుటకే 'గుడ్ మార్నింగ్ విత్'... ఎమ్మెల్యే కూన..

ఆమదలవలస, మార్చి 11,(ప్రభాతవార్త)



ఆమదలవలస మునిసిపాలిటీలో సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి గుడ్ మార్నింగ్ విత్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. బుధవారం పట్టణంలో పలు వార్డుల్లో ఉదయం ఆకస్మికంగా బైక్ మీద మెట్టెక్కివలస లో పలు వార్డుల్లో ఆకస్మికముగా పరిశీలన చేశారు.ప్రజల యొక్క సమస్యలను నేరుగా విన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కార మార్గాన్ని చూపించారు. ప్రజల యొక్క సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించారు. స్థానిక ప్రజలు తమ ప్రాంతాల్లో ఉన్న డ్రైనేజీ సమస్యలు, రోడ్ల మరమ్మతులు, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు చెప్పిన సమస్యలను అక్కడికక్కడే సంబంధిత అధికారులకు తెలియజేసి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.కొన్ని చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటూ, పెద్ద సమస్యలకు తగిన ప్రణాళిక రూపొందించి త్వరలోనే పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ ప్రజల మధ్యకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం ద్వారా పాలన మరింత సమర్థవంతంగా అమలవుతుందని అన్నారు.అలాగే పట్టణంలోని పారిశుధ్య పరిస్థితులను కూడా పరిశీలించి మున్సిపల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి వార్డులో శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, చెత్త సేకరణను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రవికుమార్ స్పష్టం చేశారు. వార్డులలోని రోడ్లు, కాలువలు, నీటి ట్యాంకులు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల పరిస్థితిని కూడా ఎమ్మెల్యే అధికారులకు దిశ నిర్దేశం చేశారు.పట్టణ అభివృద్ధికి అవసరమైన పనులను ప్రాధాన్యతగా చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని వెంటనే స్పందించడం పట్ల స్థానికులు ఎమ్మెల్యే కూన రవికుమార్ కు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగళ్ళ మురళీధర్,కూన ఆంజనేయులు, పివికె రాజు, బమ్మిడి రాజేంద్ర, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి వ్యాక్సిన్

రాజాం, మార్చి 11, ప్రభాతవార్త




అర్హులైన 14 సంవత్సరాలు నిండిన బాలికలు అందరూ కలిసి తప్పనిసరిగా హెచ్పివి తీసుకోవాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,ఆదర్శనగర్ వైద్యాధికారి డాక్టర్ యు. కిరణ్ కుమార్ అన్నారు. స్థానిక పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆదర్శ నగర్‌లో హెచ్ పివి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం బాలికల ఆరోగ్య రక్షణ కోసం ముఖ్యమైన ప్రజారోగ్య కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని, గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడానికి 14 సంవత్సరాలు పూర్తిచేసుకున్న బాలికలకు హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సిన్‌ను ఉచితంగా అందజేస్తోందని, ప్రతి ఒక్క అర్హులైన బాలికలు ఈ వ్యాక్సిన్ తప్పకుండా తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్. యు.కిరణ్ కుమార్ బాలికలకు, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, గర్భాశయ క్యాన్సర్ మహిళల్లో సాధారణంగా కనిపించే క్యాన్సర్లలో ఒకటని ఈ వైరస్ సంక్రమణను నివారించడానికి హెచ్‌పివి వ్యాక్సిన్ అత్యంత ప్రభావవంతమైన రక్షణను అందిస్తుందని, ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. అంతేకాక, ఈ వ్యాక్సిన్ సురక్షితమైనది, శాస్త్రీయంగా నిరూపితమైనది, గర్భాశయ క్యాన్సర్‌కు కారణమయ్యే ముఖ్యమైన వైరస్ రకాల నుండి రక్షణ ఇస్తుందనీ తెలిపారు. ఈ వ్యాక్సిన్ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పాఠశాలల ద్వారా అందించబడుతుంది. అర్హులైన బాలికలు తమ తల్లిదండ్రులు లేదా సంరక్షకులతో కలిసి సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సిన్ తీసుకోవాలనీ సూచించారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ కుమార్తెల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరుతున్నామన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు గ్రామస్థాయి ఆరోగ్య సిబ్బంది అందరూ కలిసి ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తాలమిక్ ఆఫీసర్ ఎస్. వసంతరావు,స్టాఫ్ నర్సెస్, మహిళా ఆరోగ్య కార్యకర్తలు,ఆశా వర్కర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

